ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

ఏలూరు | సంపుటి:01 | సంచిక:105 | ఆదివారం | ఏప్రిల్ 13, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-
published from Eluru, Kadapa,Kakinada, Vijayawada,Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana

# ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల .. రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత శాతం

**-ఫలితాలు విడుదల చేసినట్లు ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ ప్రకటన**
**-ఇంటర్ ఫస్టియర్‌లో 70 శాతం ఉత్తీర్ణత**
**-సెకండ్ ఇయర్‌లో 83 శాతం ఉత్తీర్ణత**


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఇంటర్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా వెల్లడించారు. ఇంటర్ ఫలితాలను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ resultsbie.ap.gov.in లో చూసుకోవచ్చు. లేదంటే వాట్సప్ ద్వారా తెలుసు కోవచ్చు. మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009కు హాయ్ మెసేజ్ చేసి ఫలితాలు నిమిషాల్లోనే PDF రూపంలో ఫలితాలు వస్తున్నాయి. ఈ ఏడాది ఇంటర్మీడియ్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి 10,17,102 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. గతంలో ఫలితాలను వెల్లడించేందుకు ప్రత్యేక కార్యక్రమం, హడావుడి చేయడం వల్ల కొన్నిసార్లు అనుకున్న సమయం కన్నా ఆలస్యంగా విడుదలైన సందర్భాలు ఉన్నాయి. అయితే ఈ సంవత్సరం ఎటువంటి హడావుడి లేకుండా సరిగ్గా చెప్పిన సమయానికి ఫలితాలను విడుదల చేశారు.
ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. మొదటి సంవత్సరం విద్యార్థులకు 70%, రెండో సంవత్సరం విద్యార్థులకు 83% ఉత్తీర్ణత శాతం నమోదైంది. ప్రభుత్వ, ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థలలో మెరుగుదల ప్రత్యేకంగా కనిపించింది.ప్రభుత్వ జూనియర్ కళాశాలల (GJCs) లో రెండో సంవత్సరం ఉత్తీర్ణత శాతం 69%గా నమోదు కాగా, ఇది గత 10 ఏళ్లలో అత్యధికం కావడం విశేషం. మొదటి సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 47%గా ఉంది, ఇది



గత పదేళ్లలో రెండవ అత్యధిక శాతం. ఈ విజయానికి విద్యార్థులు, జూనియర్ అధ్యాపకులు, విద్యా పురోగతికి కృషి చేసిన ప్రతి ఒక్కరి కఠినమైన శ్రమే కారణమని మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. 82 శాతం ఉత్తీర్ణతతో గుంటూరు జిల్లాకు రెండోస్థానం, 81 శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లాకు మూడోస్థానం, 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు ఆఖరిస్థానం దక్కాయి.

మిగతా 2లో

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీలు సత్తా చాటాయి: సీఎం చంద్రబాబు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులందరికీ హార్దిక శుభాభినంద నలు తెలుపుతున్నానని వెల్లడించారు. "ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు ఫస్టియర్ లో 47 శాతం, సెకండియర్ లో 69 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఫస్టియర్ లో 11 శాతం, సెకండియర్ లో 9 శాతం పెరుగుదల నమోదైంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌ల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, కేంద్రీకృత మూల్యాంకనం, పర్యవేక్షణ, నూతన సమయపాలన, 100 రోజుల సక్సెస్ కార్యక్రమం, తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, సంరక్షకుల వ్యవస్థ... ఇలా విద్యా రంగంలో మేము ప్రవేశపెట్టిన సంస్కరణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ్డాయి" అని చంద్రబాబు వివరించారు.

## కాంగ్రెస్‌కు ఈడీ షాక్
## నేషనల్ హెరాల్డ్ కేసులో రూ.661కోట్ల ఆస్తులు స్వాధీనం



**-నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం**
**-ఢిల్లీ, ముంబై, లక్నోలలోని ఆస్తులు జప్తునకు రంగం సిద్ధం**
**-నకిలీ విరాళాలు, అద్దెల ద్వారా అక్రమంగా సంపాదించారని ఈడీ ఆరోపణ**

న్యూఢిల్లీ: కాంగ్రెస్‌కు సంబంధించిన నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. దిల్లీ, ముంబయి, లఖ్‌నవూలో ఉన్న రూ. 661కోట్ల విలువైన స్థలాలను స్వాధీనం చేసుకుంటున్నట్లు రిజిస్ట్రార్లకు నోటీసులు పంపింది. ఈ మేరకు దిల్లీలోని హెరాల్డ్ హౌజ్, ముంబయిలోని బాంద్రా, లఖ్‌నవూలోని బిశ్వేశర్ నాథ్ రోడ్‌లోని మూడు ప్రాంతాలకు శుక్రవారం నోటీసులు జారీ చేసినట్లు ఈడీ పేర్కొంది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(PMLA) 2002 రూల్ 5(1), సెక్షన్ 8 ప్రకారం జారీ చేసినట్లు వివరించింది. కాగా, 2023లోనే ఈ స్థలాలను ఈడీ అటాచ్ చేసుకుంది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంబంధిచిన ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నిందితులుగా ఉన్నారు.తాజాగా... ఢిల్లీ, ముంబై, లక్నో నగరాల్లో ఉన్న ఏజేఎల్ ఆస్తులను ఈడీ గుర్తించింది. వాటిని స్వాధీనం చేసుకునేందుకు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్‌ఏ) కింద చర్యలు చేపట్టింది. జప్తు చేయనున్న ఆస్తుల్లో ఢిల్లీలోని హెరాల్డ్ హౌస్ కూడా ఉంది. గతంలోనే ఈ ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. అయితే, ఇప్పుడు వాటిని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైంది. యంగ్ ఇండియన్ సంస్థ ఏజేఎల్ ఆస్తులను ఉపయోగించి రూ.18 కోట్ల నకిలీ విరాళాలు, రూ.38 కోట్ల నకిలీ అద్దెలు, రూ.29 కోట్ల నకిలీ ప్రకటనల ద్వారా అక్రమంగా డబ్బు సంపాదించిందని ఈడీ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ జరిగిందని ఈడీ దాదాపు నిర్ధారణకు వచ్చింది. అందుకే పీఎంఎల్‌ఏ కింద ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.



## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు.. 110 మంది అరెస్ట్

కోల్‌కతా : పశ్చిమబెంగాల్‌లోని పలు జిల్లాల్లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు జరిగాయి. ముర్షిదాబాద్‌లో జరిగిన నిరసనల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. పది మంది పోలీసులు గాయపడ్డారు. ఈ ఘటనల నేపథ్యంలో ముర్షిదాబాద్‌లో 110 మందికి పైగా నిరసనకారుల్ని అరెస్టు చేసినట్లు పోలీసులు శనివారం వెల్లడించారు.కాగా, శుక్రవారం వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మాల్డా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో శుక్రవారం పెద్దఎత్తున నిరసనలు జరిగాయి. ఈ నిరసనల్లో భాగంగా నిరసన కారులు నింతిటా రైల్వే స్టేషన్‌లో ఆగిఉన్న రైలుపై రాళ్లతో దాడి చేశారు.

మిగతా 2లో



## దేవినేని ఉమా కుమారుడి నిశ్చితార్థానికి హాజరైన సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా కుమారుడు నిహార్, నర్మద నిశ్చితార్ధ వేడుక ఇవాళ విజయవాడలో ఘనంగా జరిగింది. నగరంలోని ఏ-కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ శుభకార్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. కాబోయే దంపతులకు ఆయన పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ నిశ్చితార్ధ వేడుకకు టీడీపీ నేతలు భారీగా తరలివచ్చారు.

## అదరంతా తప్పుడు ప్రచారం: బీఆర్ నాయుడు

2

# తొలిసారి రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్



## ఇకపై బిల్లులకు గడువు 3నెలలే

**-గడువు దాటితే కారణాలు చెప్పాలన్న సుప్రీంకోర్టు.**
**-రాష్ట్రపతి తిరస్కరిస్తే కోర్టును ఆశ్రయించవచ్చని ప్రభుత్వాలకు సూచన**
**-మంత్రి మండలి సలహా మేరకే గవర్నర్ల నిర్ణయాలు ఉండాలని స్పష్టీకరణ**
**-తమిళనాడు ప్రభుత్వ పిటిషన్ పై విచారణలో సుప్రం కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ: ఇకపై బిల్లుల ఆమోదంలో జాప్యానికి తావుండరాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులను గవర్నర్‌లు నిర్ణీత సమయంలో ఆమోదించాల్సిందేని ఉద్ఘాటించింది. లేదంటే వారి చర్యలను న్యాయ సమీక్షకు గురిచేస్తామని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన బిల్లులను కూడా మూడు నెలల్లోపు పరిష్కరించాలని ఆదేశించింది. ఈ మేరకు అత్యున్నత న్యాయస్థానం నేడు సంచలన తీర్పు వెలువరించింది.తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి రాష్ట్రపతి ఆమో దం కోసం నిలిపి ఉంచిన 10 బిల్లులను సుప్రీంకోర్టు క్లియర్ చేసిన నాలుగు రోజుల తర్వాత ఈ తీర్పు వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది.

మిగతా 2లో

ప్రజాభూమి

## పలాస ఉమరుద్ర కోటేశ్వరుడిని దర్శించుకున్న నెమలి

ప్రజాభూమి పలాస:
పలాస లోని ఉమా రుద్ర కోటేశ్వరాలయంలో శనివారం ఉదయం నెమలి సందడి చేసింది ఉమా రుద్ర కోటేశ్వరరావు ఆలయంలో ఉన్న శివుడిని నెమలి దర్శించుకోండి భక్తులకు కానేపు కొనవిందు చేసింది ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో కాశిబుగ్గ ఫారెస్ట్ రేంజర్ మురళీకృష్ణ ఆదేశాల మేరకు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాజు బీట్ ఆఫీసర్ కృష్ణారావు ఆలయానికి వెళ్లి నెమలిని స్వాధీనం చేసుకొని అడవిలో వదిలారు



## ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి

ఇంటర్ రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా అగ్రస్థానంలో ఉండగా, 91 శాతం ఉత్తీర్ణతతో గుంటూరు జిల్లాకు రెండోస్థానం, 89 శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లాకు మూడోస్థానం, 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లాకు ఆఖరిస్థానంలో ఉన్నాయి.

ఇంటర్మీడియట్ రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ తేదీలు: మరోవైపు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ తేదీలను సైతం ప్రకటించారు. ఈనెల 13వ తేదీ నుంచి 22వ తేదీ వరకు విద్యార్థులు అప్లై చేసుకోవచ్చు. అదే విధంగా ఫెయిలైన విద్యార్థుల కోసం థియరీ సప్లిమెంటరీ పరీక్షలను వచ్చే నెల 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్ సప్లిమెంటరీ పరీక్షలను వచ్చే నెల 28వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జిల్లా కేంద్రాలలో మాత్రమే నిర్వహిస్తామని ప్రకటించారు. సప్లిమెంటరీ పరీక్షలు రాయాలనుకునే విద్యార్థులు ఈ నెల 15వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పరీక్ష ఫీజును చెల్లించాలని సూచించారు.

విద్యార్థులు నిరాశ చెందవద్దు: ఈసారి ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని మంత్రి నారా లోకేశ్ సూచించారు. దీనిని ఒక అడుగుగా భావించి, మరింత కృషి చేసి, మరింత బలంగా తిరిగి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. మీరు నిరంతరం నేర్చుకుంటూ, ఎదుగుతూ, విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

## తొలిసారి రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ – ఇకపై బిల్లులకు గడువు 3నెలలే

మొదటిపేజీ తరువాయి

జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్ ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు ఉన్న అధికారాలను గుర్తు చేస్తూనే, బిల్లులను ఆమోదించకుండా నిరవధికంగా నిలిపి ఉంచడాన్ని కోర్టు తప్పుబట్టింది.రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపితే, రాష్ట్రపతి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్దేశించిన గడువును అనుసరించాలని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆలస్యమైతే, అందుకు గల కారణాలను సంబంధిత రాష్ట్రానికి తెలియజేయాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం అడిగిన ప్రశ్నలకు రాష్ట్రాలు సహకరించాలని సూచించింది.గవర్నర్ బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపినప్పుడు, రాష్ట్రపతి తిరస్కరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్‌కు బిల్లులను ఆమోదించే, నిలిపివేసే లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపే అధికారం ఉంది. అయితే, గవర్నర్ బిల్లులను ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచడం, సదుద్దేశంతో వ్యవహరించకపోవడం సరికాదని కోర్టు అభిప్రాయపడింది. బిల్లులను పునఃపరిశీలించిన తర్వాత తిరిగి పంపినప్పుడు, గవర్నర్ వెంటనే ఆమోదం తెలపాలని సూచించింది.రాష్ట్ర మంత్రి మండలి సలహా మేరకు గవర్నర్ పనిచేయాలని, ఒకసారి సభకు తిరిగి పంపిన బిల్లును రెండోసారి రాష్ట్రపతి పరిశీలనకు పంపకూడదని కోర్టు పేర్కొంది. గవర్నర్ బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి నిర్దిష్ట గడువు లేనప్పటికీ, ఆర్టికల్ 200 గవర్నర్‌కు బిల్లులను ఆమోదించకుండా, రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసే అధికారం ఇవ్వదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పు కాపీని అన్ని హైకోర్టులకు, రాష్ట్రాల గవర్నర్ల కార్యదర్శులకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

మంత్రి మండలి సలహా మేరకు బిల్లును నిలిపివేసినా లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపినా, గవర్నర్ గరిష్ఠంగా ఒక నెలలో నిర్ణయం తీసుకోవాలని సూచించింది. మంత్రి మండలి సలహాకు విరుద్ధంగా బిల్లును నిలిపివేస్తే, గరిష్టంగా మూడు నెలల్లో తిరిగి పంపాలని పేర్కొంది. పునఃపరిశీలన తర్వాత బిల్లును సమర్పిస్తే, గవర్నర్ గరిష్ఠంగా ఒక నెలలో ఆమోదం తెలపాలని కోర్టు ఆదేశించింది.శాసనసభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలపడంలో జాప్యంపై తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. 2020 నాటి ఒక బిల్లుతో సహా 12 బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు.. 110 మంది అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

స్టేషన్ ఆస్తిని ధ్వంసం చేశారు. పోలీసు వ్యాన్‌లతో సహా అనేక వాహనాలకు నిప్పు పెట్టారు. భద్రతా దళాలపై రాళ్లు రువ్వి రోడ్లను దిగ్బంధించారు. ఈ ఘటనల నేపథ్యంలోనే పోలీసులు సుతి నుంచి 70 మందికిపైగా, సంసెర్‌గంజ్ నుంచి 41 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా శనివారం కూడా నిరసనలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు.

ఈ నిరసనల వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం ముర్షిదాబాద్ జిల్లాలో నిషేధిత ఆజ్ఞలు అమల్లో ఉన్నాయని.. ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## బీజేపీ తమిళనాడు అధ్యక్షుడిగా నైనార్ నాగేంద్రన్

తమిళనాడు:భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తమిళనాడు అధ్యక్షుడిగా తిరునల్వేలి శాసనసభ్యుడు నైనార్ నాగేంద్రన్ ఎన్నికయ్యారు. చెన్నైలో జరిగిన పార్టీ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ ఈ ప్రకటన చేశారు. బీజేపీ అధ్యక్ష పదవికి నైనార్ నాగేంద్రన్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. వచ్చే సంవత్సరం తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీ, అన్నాడీఎంకే పొత్తు పెట్టుకున్నాయి. ఈ సమయంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.కన్యాకుమారి జిల్లాలోని నాగర్‌కోయిల్ సమీపం వడివీశ్వరంలో 1960లో నాగేంద్రన్ జన్మించారు. ఆయన మొదట అన్నాడీఎంకేలో ఉండగా, ఆ తర్వాత బీజేపీలో చేరారు. 2020 జులై నుంచి ఆయన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. గతంలో జయలలిత, పన్నీరుసెల్వం ప్రభుత్వాలలో పలు శాఖలకు మంత్రిగా పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు అన్నాడీఎంకే, బీజేపీల మధ్య సమన్వయం కుదిర్చేందుకు ఆయన కీలక పాత్ర పోషిస్తారని భావించి పార్టీ అధిష్ఠానం ఆయనను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.ఇప్పటివరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న అన్నామలైకి జాతీయ స్థాయిలో పదవి లభిస్తుందని ప్రచారం జరుగుతోంది.

## అదంతా తప్పుడు ప్రచారం: బీఆర్ నాయుడు

**-టీటీడీ గోశాలలో పెద్ద సంఖ్యలో గోవులు చనిపోయాయంటూ భూమన ఆరోపణలు**
**-ఖండించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**
**-తాము చేపడుతున్న కార్యక్రమాలు చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శలు**

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల:-
టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ గోశాలలో ఆవులు పెద్ద సంఖ్యలో మృతి చెందాయంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. భూమన చెబుతున్న దాంట్లో నిజం లేదని స్పష్టం చేశారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అవాస్తవాలు, కల్పిత ఆరోపణలు చేయడం అత్యంత విషాదకరం అని పేర్కొన్నారు. టీటీడీ ట్రస్ట్ ఎంతో అంకితభావంతో పుణ్య కార్యక్రమాలు చేపడుతుంటే, కంటగింపుతో ఈ తరహా చర్యలకు దిగడం బాధాకరమని బీఆర్ నాయుడు తెలిపారు. గోమాతకు హిందూ ధర్మంలో ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదని, వేద కాలం నుంచే గోమాతను దేవతలతో సమానంగా పూజిస్తూ వస్తున్నామని వివరించారు. ఒక్క గోవు చనిపోయినా దాని మృతిని సాధారణ ఘటనగా భావించలేమని... కానీ అనారోగ్యాలు, వృద్ధాప్యం, ప్రమాదాల వంటి కారణాలతో గోవులు మృతి చెందితే వాటిని రాజకీయంగా అబద్ధపు ప్రచారానికి వాడుకోవడం అత్యంత అధర్మం అని విమర్శించారు. ఇతర ప్రాంతాల్లో చనిపోయిన గోవుల ఫోటోలను టీటీడీ గోశాలకు చెందినవిగా చిత్రీకరించడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసగించేందుకు ఇలాంటి కుట్రలకు పాల్పడడం బాధాకరమని, ఇలాంటి వదంతులను ప్రజలు గుర్తించాలని, మోసపోవద్దని సూచించారు. గోసేవ అంటేనే గోదేవి సేవ... ఇంతటి పవిత్రమైన సేవపై రాజకీయ లబ్ధి కోసం బురద చల్లే ప్రయత్నాలను భక్తులందరూ తిరస్కరించాలని బీఆర్ నాయుడు పిలుపునిచ్చారు

## జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది ఉండదు :వెంకయ్యనాయుడు

**-ఎన్నికల ఖర్చు కూడా ఆదా అవుతుందని వ్యాఖ్య**
**-అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని విమర్శ**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
జమిలి ఎన్నికల వైపు కేంద్ర ప్రభుత్వం మొగ్గు చూపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జమిలి ఎన్నికలపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ అంశంపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ జమిలీ ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది కేవలం అపోహ మాత్రమేనని చెప్పారు. ఒకే దేశం - ఒకే ఎన్నికపై తిరుపతిలో మేధావుల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రసంగిస్తూ వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికల ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందని వెంకయ్యనాయుడు చెప్పారు. ఈ ఎన్నికలను కొన్ని పార్టీలు వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని అన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేక పోతున్నాయని చెప్పారు. పార్టీ ఫిరాయించడం ప్రజాస్వామ్యానికి చేటు అని అన్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి జంప్ కావడం సరికాదని వ్యాఖ్యానించారు.

## వనజీవి రామయ్య అస్తమయం

ప్రజాభూమిప్రతినిధి,ఖమ్మం
పద్మశ్రీ అవార్డు గ్రహీత, వనజీవి రామయ్య (87) శనివారం మృతి చెందారు. ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపల్ పరిధిలో గల రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. తెల్లవారుజామున ఇంటి వద్ద తుదిశ్వాస విడిచారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకుని వెళ్లగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. ఆయన కేంద్ర ప్రభుత్వం నుంచి 2017లో పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. తనకు ఎంతో ఇష్టమైన మొక్కల పేర్లను వనజీవిగా మార్చుకున్నారు. తన నలుగురు మనుమళ్లు, మనుమరాళ్లకు చందనపుష్ప, హరిత లావణ్య, కబంధపుష్ప,
వనశ్రీ అని చెట్ల పేర్లను పెట్టుకున్నారు. తన తుది శ్వాస విడిచేంత వరకు మొక్కలు నాటడం, విత్తనాలను సేకరించడంలో నిమగ్నమయ్యారు. సామాజిక సేవను గుర్తించి మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో పొందుపరిచారు. అందుకు తగ్గట్టుగానే ఆయన సైతం కోటికి పైగా మొక్కలు నాటిన రామయ్య మృతి చెందడం పట్ల జిల్లాకు చెందిన డిప్యూటీ సిఎంలు మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రామయ్య నేపథ్యం...
ముత్తగూడెం గ్రామానికి చెందిన వనజీవి రామయ్యకు రెడ్డిపల్లిలో పొలం ఉండటంతో ఇక్కడే స్థిరనివాసం ఏర్పరుచుకున్నారు. 1937 జూలై 1 తేదీన లాలయ్య, పుల్లమ్మ దంపతులకు ఆయన జన్మించారు. అసలు పేరు రామయ్య కాగా... మొక్కలు నాటడమే జీవితాశయంగా మలుచుకొని ఇంటిపేరును వనజీవి రామయ్యగా మార్చుకున్నారు. ముత్తగూడెంలోని ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు ఆయన చదువుకున్నారు. అటు తర్వాత 15 సంవత్సరాలకు కుటుంబ సభ్యులు కొణిజర్ల మండలం, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జానమ్మతో అతనికి వివాహం జరిపించారు. వీరికి నలుగురు సంతానం..ముగ్గురు కుమారులు, ఒక్క కుమార్తె, ఇందులో ఇద్దరు కుమారులు మృతి చెందారు. ఓ పక్క కుటుంబభారాన్ని మోస్తునే తనకెంతో ఇష్టమైన మొక్కలను నాటేవారు.



రామయ్యను వరించిన అవార్డులు..
రామయ్య సామాజిక సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం నుంచి పద్మశ్రీ, 2005లో సెంటర్ ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి వనమిత్ర, యూనివర్సల్ గ్లోబల్ షిప్ అంతర్జాతీయ సంస్థ నుండి గౌరవ డాక్టరేట్, 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవ అవార్డు, 2000లో అప్పటి సిఎం నారచంద్రబాబు నాయుడు వనజీవి సేవలకుగాను ఒక మోపెట్‌ను కొనిచ్చారు. ప్రతి నెల రూ.1500 గౌరవ భృతిని కేటాయించారు.

### ఆస్తి పన్ను వడ్డీ పై 50 శాతం రాయితీకి గడువును పెంపు

ప్రజాభూమి పలాస:



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను బకాయిదారులు 2024- 2025 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్నులు చెల్లించి వడ్డీ పై 50% రాయితీ పొందాలని కమిషనర్ నడిపేయన రామారావు తెలిపారు గత సంవత్సరం ఆస్తిపన్ను ఖాళీ స్థలాలకు పన్ను కట్టని వారు సదురు వడ్డీపై 50 శాతం రాయితీని ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించారని తెలిపారు ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని 2024 -26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను ఖాళీ స్థలాల పనులపై ఏప్రిల్ 30వ తేదీలోగా చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ కూడా ఇవ్వనున్నట్లు కమిషనర్ ప్రకటనలో పేర్కొన్నారు పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ ప్రజలందరూ ఈ రెండు అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.

## 984 మార్కులతో పలాస కళాశాల టాపరుగా రోజా



ప్రజాభూమి పలాస:
పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసిన యాదవ్ కళాశాల టాపర్గా నిలిచింది తండ్రి మృతి చెందడంతో తల్లి జీడిపిక్కలు ఫ్యాక్టరీలో కూలి పని చేస్తూ చదివించారు శనివారం విడుదల ఇంటర్ ఫలితాలలో 1000మార్కులకు984 మార్కులు వచ్చాయి తెలుగు సబ్జెక్టులో 100 మార్కులకు 99 మార్కులు పొందారు ఈమెను ఉపాధ్యాయులు అభినందించారు.

### వనజీవి రామయ్య సేవలు రేపటి తరానికి స్ఫూర్తిదాయకం :జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-
తన జీవితాన్ని మొక్కల పెంపకానికే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి వనజీవి రామయ్య గుండెపోటుతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన మృతిపై వైసీపీ అధినేత జగన్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ఆయన చేసిన కృషి మరువలేనిదని జగన్ ఎక్స్ వేదికగా ప్రశంసించారు. ప్రకృతి ప్రేమికుడు, ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య గారి మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని జగన్ అన్నారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ఆయన చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. కోటి మొక్కలకు పైగా నాటి, పుడమితల్లికి ఆయన అందించిన సేవలు రేపటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రామయ్య ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు.

### వనజీవి రామయ్య మృతిపై ప్రధాని స్పందన


న్యూఢిల్లీ:ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య ఈ ఉదయం గుండెపోటుతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. మొక్కలు నాటడమే పరమావధిగా భావించిన రామయ్య మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. దరిపల్లి రామయ్య గారు సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా గుర్తుండిపోతారని కీర్తించారు. లక్షలాది చెట్లను నాటడానికి, వాటిని రక్షించడానికి ఆయన తన జీవితాన్ని అంకితం ఇచ్చారని కొనియాడారు. "రామయ్య అవిశ్రాంత కృషి ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాల పట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి మన యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో రామయ్య కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను... ఓం శాంతి" అంటూ మోదీ తన సంతాప సందేశం వెలువరించారు.

### వనజీవి రామయ్య మృతిపట్ల ఉపముఖ్యమంత్రి సంతాపం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆరు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన వనజీవి రామయ్య మరణం తీరని లోటని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వనజీవి మరణంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ట్వీట్ చేశారు. వనజీవి రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. ‘పర్యావరణ పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తాం. తన జీవిత కాలంలో సుమారు కోటి మొక్కలు నాటారు. ఆయన కన్నుమూశారని తెలిసి చింతించా. వృక్షో రక్షతి రక్షిత: అనే పెద్దల మాటలోని వారసత్వాన్ని ప్రజలకు తెలియజేసేందుకు రామయ్య పడిన తపన సమాజానికి ఎంతో మేలు చేస్తోంది. తొలకరి చినుకులు పడగానే మొక్కలు నాటుతూ, విత్తనాలు జల్లుతూ పచ్చదనం పెంచడానికి రామయ్య, ఆయన సతీమణి చేసిన వనయజ్ఞం ఎన్నో తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిస్తుంది. ఓసారి ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో ఉన్న రామయ్యను పరామర్శించా. అప్పుడు కూడా ఆయన పర్యావరణ పరిరక్షణపైనే మాట్లాడారు. రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రంలో పచ్చదనం పెంపునకు కృషి చేస్తాం.

## సిఎంగా రేవంత్ రెడ్డే ఉంటారు: శ్రీధర్ బాబు

ప్రజాభూమి హైదరాబాద్:
తెలంగాణ సచివాలయంలో కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ సమీక్ష నిర్వహించారని వస్తున్న వార్తలను మంత్రి శ్రీధర్ బాబు ఖండించారు. సచివాలయంలో మీనాక్షీ నటరాజన్ సమీక్ష నిర్వహించలేదని.. తమని కలిసేందుకే ఆమె సెక్రటేరియట్‌కు వచ్చారని శ్రీధర్‌బాబు అన్నారు. సచివాలయానికి ఎవరైనా రావొచ్చని.. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా సచివాలయానికి వస్తారని తెలిపారు. ఇక తెలంగాణ ముఖ్యమంత్రి మార్పు చేస్తారని వస్తున్న వార్తలపై కూడా ఆయన స్పందించారు. తెలంగాణకు రేవంత్ రెడ్డే సిఎంగా ఉంటారు.. ఉండితీరుతారని.. అభివృద్ధి, సంక్షేమం చేస్తూ.. రేవంత్ అవినీతిరహిత పాలన చేస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమర్థులే అని.. పదవుల కేటాయింపుపై అధిష్టానానిదే అంతిమ నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు.



ప్రజాభూమి



# కడియంలో "గట్టి" నాయకుడు ఈయన

**పాత తరం నేత ఆయన ఇంటికి రాజశేఖర్ రెడ్డి వచ్చేవారు**
**ఆనాటి జ్ఞాపకాలుకరుడుగట్టిన కాంగ్రెస్ వాది**
**డజను సిటీ బస్సులు ఉండేవి**
**ఇరవై ఏళ్లకే వార్డు మెంబరు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రస్తుత రాజకీయ నాయకుల గురించి రాయాలంటే కొబ్బరి బొండంలో స్ట్రా వేసుకుని తాగినంత ఈజీగా రాయచ్చు. అదే పాతతరం నేత గురించి రాయాలంటే ఆనాటి రాజకీయ పరిస్థితులు, కట్టుబాట్లు, ఆచారవ్యవహారాలు, చట్టాలు వంటి వివరాలను అందరినీ ఆరా తీసి రాయాలి.అటువంటి పాత తరం నాయకులు తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక మాజీ సర్పంచ్ గా పనిచేసిన గట్టి సత్యనారాయణ మూర్తి గురించి తెలుసుకుందాం.ఇది చదివితే ఆయన గురించి మాత్రమే తెలియదు.ఆనాటి రాజకీయ, సామాజిక పరిస్థితులు తెలుసుకోగలుగుతాము.

ఆయన సర్పంచ్ ఒకటే కాదు సొసైటీ అధ్యక్షులుగా, డిసిసిబి డైరెక్టర్‌గా, నీటి సంఘం అధ్యక్షునిగా, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా.. ఇలా అనేక పదవులను చేపట్టారు. ఆయనది సున్నితమైన మనస్వత్వం. గంభీరమైన ఆకారం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాస్ లీడర్ గా గుర్తింపు పొందిన మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావే గురువుగారు అని ఆప్యాయంగా పిలుచుకునే నాయకుడు.

## ఇరవై ఏళ్లకే వార్డు మెంబరు

పాతికేళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ అయిపోతున్న ఈరోజుల్లో 20 ఏళ్లకు వార్డ్ మెంబర్ అవ్వడం పెద్ద గొప్పేముంది అనుకోవచ్చు. కాని అప్పట్లో ఆ వయస్సుకు ఓటు హక్కు కూడా రాదు.ఎందుకంటే అప్పుడు ఓటు హక్కు రావడానికే 21 సంవత్సరాలు ఉండాలి. 61వ రాజ్యాంగ సవరణ ప్రకారం 1989మార్చి 28 నుంచి పద్దెనిమిది ఏళ్లకే ఓటుహక్కు కల్పించారు.ఇటువంటి పరిస్థితులలో ఈయనకు 20 ఏళ్లకు ఓటు హక్కు ఎలా వచ్చిందో పరిశీలిద్దాం. అప్పటికి ఇంకా కడియపులంక పంచాయతీ ఏర్పడలేదు. కడియం గ్రామపంచాయతీలోనే కడియపుసావరం,కడియపులంక,బుర్రిలంక,వెంకాయమ్మ పేట గ్రామాలు ఉండేవి. అలాంటి సమయంలో నూనూగు మీసాల తో యమ స్పీడ్ గా ఉండే ఈ సత్యనారాయణమూర్తిని వార్డ్ మెంబర్‌గా చేస్తే ప్రత్యేక పంచాయతీ ఏర్పడానికి పాటుపడతారని తోటి జాతగాళ్లంతా నిర్ణయించుకున్నారు.ఇదంతా 1959 సంవత్సరంలో మాట.అప్పటికి మనకు స్వాతంత్రం వచ్చి పన్నెండు సంవత్సరాలు మాత్రమే అయ్యింది. ఓట్లు ఎలక్షన్ కూడా దగ్గర పడింది. వార్డ్ మెంబర్ అవ్వాలంటే ముందుగా ఓటు ఉండాలి కదా. నాకు ఇంకా ఓటు హక్కు పొందే వయసు రాలేనందున వేరే వారిని చూద్దామని చెప్పారు.అవన్నీ మేము చూసుకుంటామని కుర్రోళ్ళు అంతా కలిసి ఆయన వయసు ఎక్కువగా చెప్పి ఓటు నమోదు చేయించారు. అయితే అప్పట్లో పుట్టిన తేదీలు ఇప్పుడులా ఖచ్చితంగా ఉండేవి కావు.ఓటు హక్కు పొందాలనే ఆసక్తి కూడా అంతగా ఎవరు కనబరిచే రోజులు కావు.అటువంటి పరిస్థితులలో ఓటర్ల లిస్ట్ చివరిలో ఈయన పేరు చేర్చి నామినేషన్ వేయించారు తోటి కుర్రాళ్లు. భారీ మెజార్టీతో గెలిపించారు.

## తగువులన్నీ "గట్టోళ్ల మేడ" వద్దే...

సత్యనారాయణ తండ్రి గట్టి సుబ్బారావు కొత్త సంపన్నుడు కాదు.ఆరోజుల్లోనే పేరు మోసిన మోతుబారి. బుర్రిలంకలో వీరికి పెద్ద మేడ ఉండేది.అప్పట్లో ఏ తగువు జరగాలన్న గట్టోళ్ళ మేడ వద్దకు వెళ్లాల్సిందే.అప్పుడు పోలీసు వ్యవస్థ కూడా అంతంత మాత్రమే. మంచి చెడుల తీర్పునిచ్చేది ఆమేడ వద్దనేనని నేటికీ చెప్పుకుంటారు. మాజీ మంత్రి రాజకీయ దురంధరుడు బత్తిన సుబ్బారావు ఈ మేడ వద్దకే వచ్చి చుట్టుపక్కల రాజకీయ కార్యకలాపాలన్నీ చక్కపెట్టేవారు. ఇప్పట్లా ఎమ్మెల్యే అభ్యర్థులు ఇంటింటికి తిరిగి ఓట్లు అడిగే రోజులు కాదు. ఆ గ్రామంలోని పెద్దలను కలుసుకుని వెళ్లిపోవడమే. వారి సహాయ సహకారాలతోనే గెలుపోటములుండేవి. అందుకనే గట్టోళ్ల మేడ వద్దే రాజకీయమంతా నడిచేది.

## డజను సిటీ బస్సులు ఉండేవి

రైస్ మిల్లులు, సినిమా హాల్లు, సిటీ బస్సుల ఓనర్ల తోపాటు సారా కాంట్రాక్టర్లు డబ్బున్న వాళ్ళుగా పరిగణించేవారు ఆరోజుల్లో. అలాంటి సమయంలో సత్యనారాయణ కి డజను వరకు సిటీ బస్సులుండేవి. రాజమండ్రి- కడియపులంక తదితర రూట్లలో తిప్పేవారు నెంబరు-7 బస్సులు. గట్టోళ్ల బస్సు అంటే ఎవరికి వారు సొంత బస్సులా ఫీలయ్యేవారు. ఆ సిటీ బస్సు డ్రైవర్లు,కండక్టర్లు,గుమస్తాలతో స్థానిక నాయకులు,కార్యకర్తలకు సత్యనారాయణ ద్వారా పరిచయాలు ఉండటం వల్ల టికెట్ లేకుండా రాజమండ్రి చక్కర్లు కొట్టేవారు.కొందరు రూపాయి టిక్కెట్ కు అర్ధరూపాయి,ముప్పావలా టికెట్ కొట్టించుకునేవారు. ఎక్కడైనా పట్టుపడితే నెంబరు గారి(సత్యనారాయణ)కి



కావలసిన వాళ్లం అనేవారు. ఆ సిటీ బస్సుల సంబంధాలు కూడా సత్యనారాయణ రాజకీయ ఎదుగుదలకు దోహదపడ్డాయని చెప్పవచ్చు.

## కరుడుగట్టిన కాంగ్రెస్ వాది...

ప్రస్తుతం నాయకులు పార్టీ మారడం అంటే వాట్సాప్ లో లైక్ మెసేజ్ పెట్టినంత ఈజీ. కార్యకర్తలు కూడా అదే కోరుకుంటున్నారు.కాని ఆ రోజుల్లో నాయకులు పార్టీ మారడమంటే ప్రాణం పోయినంత పనయ్యేది. సత్యనారాయణ బాల్యం నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఎప్పుడూ వేరే జెండా పట్టుకోలేదు. కొన్ని సార్లు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా పార్టీ జెండా మాత్రం వదలలేదు. ఈ సందర్భంగా వాటిని కూడా ప్రస్తావించుకోవాలి. 1978లో కడియపులంక గ్రామానికి చెందిన పాటంశెట్టి అమ్మిరాజు జనతా పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. సొంత గ్రామం.. సొంత కులం... దగ్గర బంధుత్వం.ఇలాంటి సమయంలో చాలామంది పార్టీ మారమని ఆయనపై వత్తిడి తెచ్చారు. ఏమాత్రం అంగీకరించలేదు. అయితే అయిన వాళ్లంతా పట్టు పడడంతో పెద్దగా కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేయలేదు.ఆ ఎన్నికల్లో అప్పటి సిటింగ్ మంత్రి బత్తిన సుబ్బారావుపై అమ్మిరాజు విజయం సాధించారు.

ఆ తర్వాత మరోసారి 1987లో ఎదుర్కొన్నారు. అదేమిటంటే ఎన్టీరామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాత సమితి లను రద్దుచేసి మండల వ్యవస్థను తీసుకొచ్చారు.అప్పుడు మూడు అంచెల విధానంలో నేరుగా మండల ప్రెసిడెంట్‌ను ఎన్నుకోవాలి.తెలుగుదేశం టికెట్టు సత్యనారాయణ స్నేహితుడు,బంధువు తన ఇంటి సమీపంలోనే ఉండే పాటంశెట్టి సూర్యచంద్రరావు(రవి తండ్రి)కి ఇచ్చారు. కాంగ్రెస్ నుంచి గిరజాల కృష్ణారావు (గిరజాల బాబు తండ్రి) పోటీ చేశారు. అలాంటి పరిస్థితుల్లో కూడా పార్టీ మారడానికి అంగీకరించలేదు. టిడిపి హవాలో రాష్ట్రవ్యాప్తంగా మండల అధ్యక్ష పదవులు ఆ పార్టీ అభ్యర్థులే గెలుచారు.అయితే కడియంలో మాత్రం కాంగ్రెస్ గెలుస్తుందని టిడిపి జిల్లా నాయకులు కూడా అభిప్రాయ పడ్డారు. దీనికి బలమైన కారణం లేకపోలేదు. అప్పుడు మండల అధ్యక్షుడుకి ఒక ఓటు జిల్లా పరిషత్ చైర్మన్‌కి మరో ఓటు వేయాలి.టిడిపి నుంచి అప్పుడే పార్టీలోకి వచ్చిన జిఎంసి బాలయోగి చైర్మన్ పదవకి పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ నుంచి అప్పటికే అయిదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టి తెలుగు రాష్టాలలో అత్యంత నీతిమంతుడైన రాజకీయ నాయకుడు గా గుర్తింపు పొందిన బత్తిన సుబ్బారావు పోటీ చేసారు.దీంతో కడియం నియోజకవర్గం కు చెందిన బత్తిన వల్ల ఈ మండలాలలో టిడిపి గెలుపు కష్టమని భావించారు.కాని టిడిపి అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్రరావు గెలుపొందారు.

ఇక 1998 పార్లమెంటు ఎన్నికల్లో కూడా ఇలాంటి పరిస్థితితే. పొత్తులు లేకుండా టిడిపి,బిజెపి పోటీలో ఉన్నాయి. అప్పుడు బిజెపి టిక్కెట్ కడియంకు చెందిన గిరజాల వెంకటస్వామి నాయుడు కి ఇచ్చారు. కాంగ్రెస్ నుంచి సత్యనారాయణకి ఎంతో అభిమానిగా ఉండే ప్రముఖ న్యాయవాది టీవీ సత్యనారాయణ రెడ్డి పోటీ చేశారు. ఆ రోజుల్లో పెద్ద ఎత్తున కాపులంతా పార్టీలకు అతీతంగా గిరజాలకు మద్దతు ఇచ్చారు. సత్యనారాయణ ని ఎన్నికల్లో ఇంటి నుంచి బయటకు రానీయకుండా యువకులంతా కాపలా కాసారు.గిరజాలకు మద్దతు ఇవ్వకపోయినా కాంగ్రెస్ కు ప్రచారం చెయ్యవద్దని పట్టుపట్టారు.మొత్తానికి గిరజాల విజయ సాధించారు.

## ఆయన ఇంటికి రాజశేఖర్ రెడ్డి వచ్చేవారు

వైయస్ రాజశేఖర్ రెడ్డి పిసిసి అధ్యక్షునిగా,కడప ఎంపీగా ఉన్న సమయంలో బుర్రిలంక సత్యనారాయణ మూర్తి ఇంటికి వచ్చేవారు. వైయస్ ముఖ్య అనుచరులుగా ఉండే మాజీ మంత్రులు సంగిత వెంకటరెడ్డి, జక్కంపూడి రామ్మోహనరావు,మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్,నాటి కాంగ్రెస్ నాయకులు ప్రస్తుత పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ వంటి వారితో ఈయనకు మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవి. అందుకనే కాంగ్రెస్ సీనియర్ నాయకుల తో కలిసి వీళ్ళ ఇంటికి వచ్చి రాజకీయ సమాలోచనలు జరిపేవారు. ఇప్పుడంటే ఎవరికివారికి అధునాతన భవంతులు ఉన్నాయి. అప్పట్లో సత్యనారాయణ మూర్తి వంటి మేడలు అరుదుగా ఉండేవి. అంటే ఓ రెండు వందల మంది ఇంటికి వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదు.ఇప్పట్లా టెంట్లు, కుర్చీలు, టేబుల్స్ ,ఫ్యాన్లు, కూలర్లు వంటివి ఇచ్చే సప్లై కంపెనీలు ఉండేవి కావు. అలాగే రాజమండ్రిలో పార్టీ సమావేశాలు జరుపుకోవడానికి సెల్టాను, రివర్ బే,ఆనంద్ ఏజెన్సీ వంటి హెూటల్స్ కూడా ఉండేవి కావు. అందుకనే ఇలాంటి రాజకీయ



నాయకుల ఇళ్లలోనే కూర్చుని ఆయా ప్రాంతాల్లో రాజకీయాలపై చర్చలు జరిపేవారు.అప్పుడు ఉండవల్లి రూపొందించిన టిడిపి "పచ్చి మోసాలు.." బుక్ లెట్ ను వైఎస్ రాజశేఖరరెడ్డి ద్రోణంరాజు సత్యనారాయణ, సంగిత వెంకటరెడ్డి వంటి ప్రముఖులతో కలసి సత్యనారాయణ ఇంట్లోనే ఆవిష్కరించారు.

## జక్కంపూడి పంచపాండవుల్లో ఈయనొకరు

జక్కంపూడి రామ్మోహన్ రావు రాజకీయ ప్రవేశం చేసిన తొలి రోజుల్లో ఆయన కడియం మండలంలో ఐదుగురిని పంచ పాండవులుగా పిలుచుకునేవారు. ఆ ఐదుగురు లేకుండా రాజకీయ కదలికలు అంతగా ఉండేవి కాదని చెప్పాలి.వారిలో ఒకరు సత్యనారాయణ కాగా మిగిలిన వారు ప్రముఖ నర్సరీ రైతు పల్ల వెంకన్న, కడియంకు చెందిన మాజీ ఎంపీపీ తోరాటి సత్యనారాయణ, వేమగిరి గ్రామ మాజీ సర్పంచులు కాగిత ధనుంజయ,వెలుగుబంటి శివకేశవరావు(శివాజీ)లు.వీరు అయిదుగురు కలస్తే అక్కడ రాజకీయ సందడి రసవత్తరంగా ఉండేది. ఎవరి స్టైల్లో వాళ్ళు హస్యాన్ని పండించేవారు. వీరితో గడపడం అంటే జక్కంపూడి కి పట్టరాని ఆనందం.వాళ్లతోనే మండలంలో పర్యటన జరిగేది. వీరిలో సత్యనారాయణమూర్తి చాలా గంభీరంగా కనిపించినప్పటికీ అందరూ ఆయనతోనే జోకులు వేసుకుంటూ నవ్వులు కురిపించేవారు. ఈయన మైకులు పట్టుకుని ప్రసంగాలు చేసేవారు కాదు. ఎక్కడ ఎలాంటి రాజకీయ ఎత్తుగడలు వేయాలో అలాంటివి వేస్తూ ఉండేవారు.ఆయనకు విశేషమైన జ్ఞాపకశక్తి ఉండేది. ఈ ఐదుగురిలో తోరాటి,ధనుంజయ ఈయన ఒకేసారి(1980)ఆయా గ్రామాలకు సర్పంచ్ పదవులు చేపట్టడం విశేషం.సత్యనారాయణ కి అస్సలు కోపతాపాలు ఉండేవి కాదు.అందరితో కలిసి మెలిసి ఉండేవారు.చిన్నా పెద్దా తేడా ఉండేదికాదు.ఈయన కుమారుల స్నేహితుడు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రావిపాటి రామచంద్రరావుకు సత్యనారాయణ అంటే చాలా ఇష్టం. ఆయన మరణానికి చివరి రోజుల వరకూ ఆయనతో సరదాగా గడిపారు.రావిపాటి నాలుక వద్ద నాట్యం చేసే పంచ్ డైలాగులు సత్యనారాయణ వద్ద పదునుపెట్టినవే అంటారు. పరామర్శలకు పెద్దపీట వేసేవారు..

ఇప్పుడు ఎవరింటికైనా పరామర్శకు వెళ్లాలంటే మంచి రోజులు గడియలు చూసుకోవలసిన పరిస్థితి. కానీ ఆ రోజుల్లో సత్యనారాయణ ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే వెళ్లేవారు.ఆ కుటుంబాన్ని పరామర్శించేవారు. నేనున్నానంటూ ధైర్యాన్ని ఇచ్చేవారు. అలాగే చిన్న పెద్ద తేడా లేకుండా ఎవరు ఇంట్లో జరిగే వేడుకకు పిలిచిన ఎన్ని పనులు ఉన్నా పక్కన పెట్టే అక్కడికి వెళ్లేవారు. ఇక్కడే ఓ గమ్మత్తైన విషయం చెప్పుకోవాలి. ఇప్పుడంటే అమ్మాయిల మెచ్యూరి ఫంక్షన్‌లకు మహిళలు కంటే మగవాళ్ళు ఎక్కువుంటున్నారు. కాని ఆ రోజుల్లో కేవలం ఆడవాళ్లు మాత్రమే ఉండేవారు.కుటుంబ సభ్యుల మినహా మగవాళ్ళు ఉండేవారు కాదు. అలాంటి వేడుకలకు పిలిస్తే ఈయన వెళ్ళిపోయేవారు. ఆ విషయాన్ని తెలుసుకుని తోరాటి సత్యనారాయణ అందరిలో ఆటపట్టించేవారు.ఆడోళ్ల ఫంక్షన్ కూడా వెళ్లిపోతావంటూ వెక్కిరించినప్పటికీ పట్టించుకునేవారు కాదు.నన్ను ఎవరు పిలిచినా వెళతానంటూ గట్టిగానే సమాధానం ఇచ్చేవారు.

కడియపులంక కు మూడవ సర్పంచ్ .

కడియం నుంచి విడిపోయి కడియపులంక ప్రత్యేక పంచాయతీగా 1965లో ఏర్పడింది.వెంకాయమ్మ పేట,బుర్రిలంక ఈ పంచాయతీ పరిధిలోకి వచ్చాయి. అప్పటికే సత్యనారాయణ మూర్తి వార్డ్ మెంబరు. కాని వయసు చిన్నది కావడంతో ఆ రోజుల్లో గ్రామ పెద్దగా ఉండే పాటంశెట్టి సత్తిరాజు సర్పంచ్ అభ్యర్థి గా పరిమి నాయుడు పేరును సూచించారు.ఆ గ్రామ పెద్ద మాట ఎవరు తీసే వారు కాదు.సత్తిరాజు మాటంటే అందరికీ వేదవాక్కు.ఎవరూ జవదాటేవారు కాదు. అందువల్ల మొదటిసారి సర్పంచ్ గా పోటి చేయడానికి కుర్రోడైన సత్యనారాయణ కి అవకాశం రాలేదు. రెండోసారి 1975లో ఎన్నికలు జరిగినప్పుడు(అప్పుడు ఎన్నికలు జరగడానికి చాలా సంవత్సరాలు పట్టేవి) విద్యావంతులైన పాటంశెట్టి అమ్మిరాజు పేరును పెద్దలు సూచించారు. కాని ఈయన సర్పంచ్ గా గెలిచినప్పటికీ 1978లో జనతా పార్టీ నుంచి కడియం ఎమ్మెల్యే గా గెలిచారు. అయితే పెద్దల మాట కాదని సత్యనారాయణ సర్పంచ్ పదవకి పోటీ చేసేవారు కాదు. కాకపోతే అప్పటినుంచి వార్డు మెంబరుగా కొనసాగితూ వచ్చారు

ఇక 1980 ఎన్నికల్లో మాత్రం సర్పంచిగా పోటీకి సిద్ధమయ్యారు. ఈయన ఎవరి మీద పోటీ అంటే మొదటిసారి సర్పంచ్‌గా గెలుచిన పరిమి నాయుడు పైన. అప్పుడు సర్పంచ్ గెలిచి ఎనిమిదేళ్ళ పాటు కొనసాగారు.అదే ఎన్నికలలో సత్యనారాయణ మూర్తి చిన్నాన్న(తండ్రి తమ్ముడు) గట్టి నర్సయ్య ఆలమూరు మండలం నర్సిపూడి సర్పంచిగా గెలిచారు. 1988లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మళ్ళీ పోటీకి దిగారు ఈయన. అయితే ఈసారి బుర్రిలంక-కడియపులంక ఫీలింగ్ బలంగా వచ్చింది. అప్పుడు చిట్టిబాబు అనే కుర్రాడు ఈయనపై పోటీకి దిగారు. వాళ్ళిద్దరూ ఎవరో కాదు గురుశిష్యులే.చిట్టిబాబు కుర్రాళ్లను గట్టిగానే ఆకట్టుకున్నారు.మొత్తానికి సత్యనారాయణ మూర్తి పై గెలిచేసారు చిట్టిబాబు అనే మాటల మాంత్రికుడు.ఇంతకీ అప్పటి చిట్టిబాబు అంటే ఎవరో కాదండి బాబు పుల్లా రామారావు. సత్యనారాయణ ఓడిపోయినప్పటికీ పెద్దగా ఫీల్ అవ్వలేదు.ఎందుకో తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఈయన ఓడిపోతే సరదాగా ఎగతాళి చేయడంలో ముందుండే తోరాటి సత్యనారాయణ కూడా కడియం లో గిరజాల కృష్ణారావు పై ఓడిపోయారు.అయితే పంచపాండవులలో ఒకరైన వెలుగుబంటి శివాజీ వేమగిరి సర్పంచిగా గెలిచారు. పల్ల వెంకన్నకు మాత్రం నర్సరీ అభివృద్ధి తప్ప ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం ఉండేది కాదు.కాకపోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా సుదీర్ఘకాలం పనిచేసారు. సర్పంచ్ గా తోరాటి,గట్టి ఓడిపోయినప్పటికీ ఆ బాధ ఎన్నాల్లో లేదు. ఏడాది తిరగకుండానే 1989లో బండి(,కాంగ్రెస్ పార్టీ భి.పారం ఇద్దరకి ఇవ్వడం వల్ల ఆ పార్టీ మద్దతుతో ఇండిపెండెంట్ గా పోటీచేసారు) గుర్తుపై జక్కంపూడి రామ్మోహన్ రావు విజయ సాధించారు. జక్కంపూడి గెలిస్తే ఆల్మోస్టాల్ వీరు గెలిచినట్లే. అందువల్ల ఆయా గ్రామాల్లో వీరి మాటకు తిరిగి ఉండేది కాదు.

## సొసైటీ ఏకగ్రీవం చేస్తే డిసిసిబి డైరెక్టరు

2005 సొసైటీ ఎన్నికల్లో జక్కంపూడి రామ్మోహన్ రావు ఆఫర్ ఇచ్చారు. అదేంటంటే కడియపులంక సొసైటీకి ఎన్నికలు లేకుండా గట్టి సత్యనారాయణ మూర్తిని ఏకగ్రీవం చేస్తే ఆయనకు సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పదవి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఆఫర్లు వినియోగించడంలో ముందుండే కడియపులంక రైతులంతా ఏకమై సొసైటీ అధ్యక్ష పదవని పోటీ లేకుండా ఇచ్చారు.ఆ మాట ప్రకారం జక్కంపూడి ఈయనకు డిసిసిబి డైరెక్టర్ పదవిని ఇప్పించ్చారు. ఈయనకు జిల్లా సెంట్రల్ బ్యాంకులో పదవి ఉండడం వల్ల ఈ ప్రాంతంలో సొసైటీల అభివృద్ధికి విశేష కృషి చేశారు. అలాగే నీటి సంఘం ఎన్నికలలో కూడా ఈయన వేమగిరి పంపింగ్ స్కీము నుంచి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అనంతరం ఆలమూరు డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అలాగే సుదీర్ఘకాలం పాటు కడియం నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టారు.ఆయన రాజకీయ వారసుడిగా నరసయ్య సత్యనారాయణ మూర్తికి రాజకీయ వారసుడిగా చిన్న కుమారుడు నరసయ్య ఎదిగారు. కడియపులంక సర్పంచ్ గా గెలుపొందారు. అలాగే జక్కంపూడి మంత్రిగా ఉండగా రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ పదవిని చేపట్టారు. పెద్ద కుమారుడు సుబ్బారావు ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గోనప్పటికీ మండల పరిధిలో రాజకీయ వ్యవహారాల చక్కబెట్టడంలో దిట్ట. ఈయనకు నియోజవర్గ వ్యాప్తంగా అన్ని పార్టీల నాయకులతో మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వీరిద్దరూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కీలక నేతలుగా ఉన్నారు. అలాగే సత్యనారాయణకు భార్య సీతామహాలక్ష్మి, కుమార్తెలు అన్నందేవుల వెంకట నాగలక్ష్మి, చిక్కాల బాల పాపాయమ్మలు ఉన్నారు. సత్యనారాయణమూర్తి అనారోగ్యంతో ఈ నెల రెండు న మృతి చెందారు. అన్ని పార్టీలు, అన్ని వర్గాల నుంచి ఈయన ఘన నివాళులు అందుకుంటున్నారు. సత్యనారాయణ మరణ వార్త తెలియగానే పర్యటక శాఖ మంత్రి,ఉమ్మడి తూర్పుగోదావరి జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్,రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అలాగే మర్నాడు జరిగిన అంత్యక్రియలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. బిజెపికి చెందిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు, మాజీ మంత్రి, వైకాపా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లబోయిన వేణుగోపాలకృష్ణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టికె విశ్వేశ్వర రెడ్డి తదితర నేతలు సత్యనారాయణ మూర్తి ఇంటికి వచ్చి ఘన నివాళులు అర్పిస్తున్నారు. అందరితో కలిసి మెలిసి ఉండి అజాతశత్రువుగా పేరుగాంచిన గట్టి సత్యనారాయణ మూర్తి గార్కి నివాళులు అర్పస్తూన్నాము.

# అబ్దుల్ సమీ నేటి యువత కు ఆదర్శం......

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:



ఆంధ్రప్రదేశ్ మైనార్టీ వెల్ఫేర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాలిబ్ షహీద్
ప్రభుత్వ కార్పొరేషన్ ఉర్దూ స్కూల్ విద్యార్థి ప్రతిభ..
ఇంటర్మీడియట్ బైపీసీలో 98.5% ఉత్తీర్ణత అబ్దుస్ సమీ...

పదో తరగతి వరకు కడప నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ మీడియం స్కూల్లో విద్య అభ్యసించిన అబ్దుస్ శమీ. నేడు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో బైపీసీ విభాగంలో 985/1000 మార్కులు సాధించారు. అబ్దుస్ సమీ తండ్రి ప్రభుత్వ ఉద్యోగి, ప్రస్తుతం మైనారిటీ సంక్షేమ శాఖలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్, హజ్ కమిటీ ఈవో, నూర్ భాషా ఫెడరేషన్ వీసీ అండ్ ఎండిగా విధులు నిర్వహిస్తున్నా గౌస్ పీర్ ప్రభుత్వ ఉద్యోగస్తుల మంచి ర్యాంకుల కోసం వారి పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసించేందుకు చేర్పించడం సహజం. కానీ కొందరు ఉద్యోగస్తులు వారి పిల్లలను నిబద్ధతతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడం అరుదు. ఉర్దూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులకు కూడా అద్భుతాలు సృష్టించవచ్చునని ఈరోజు అబ్దుల్ సమీ ఫలితాల ద్వారా నిరూపించారు మరెందరో ప్రభుత్వ ఉద్యోగస్తుల పిల్లలకు స్ఫూర్తిగా నిలవాలని కోరుకుందాం. అలాగే ప్రభుత్వ ఉద్యోగీ అబ్దుల్ సమీ తండ్రి అయిన గౌస్ పీర్ కి ఆంధ్రప్రదేశ్ మైనార్టీ వెల్ఫేర్ ఫెడరేషన్ తరుపున ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపినరాష్ట అధ్యక్షుడు గాలిబ్ షహీద్..

# వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మెరుగైన ఇంటర్ ఫలితాలు

ప్రజాభూమి పులివెందుల(వేముల)

రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడదల చేసిన ఇంటర్ ప్రథమ సంవత్సర,ద్వితీయ సంవత్సర ఫలితాలలో వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ రామసుబ్బయ్య తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం నందు మన కళాశాల లో 19 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా 18 మంది ఉత్తీర్ణత సాధిచారన్నారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం నందు 75 మంది విద్యార్థులు పరీక్ష హాజరు కాగా 57 మంది ఉత్తీర్ణులు అయ్యార న్నారు ఎంపీసీ గ్రూప్ లో ప్రణీత 446, రాగిణి 445 మార్కులు అలాగే బైపీసీ నందు యషశ్విని 360 మార్కులు సి ఈ సి గ్రూప్ నుండి 360 మార్కులు సాధించారన్నారు... అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు,అలాగే ఈ ఫలితం కోసం కృషి చేసిన అధ్యాపక బృందానికి ప్రిన్సిపాల్ రామసుబ్బయ్య అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 82 శాతం ఉత్తీర్ణత

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధ తెలిపారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 163 మంది విద్యార్థులకు గాను 97 మంది ఉత్తీర్ణత సాధించి 60 శాతం ఫలితాలు సాధించగా మొదటి సంవత్సరం వృత్తివిద్య కోర్సులు 154 మందికి గాను 99 మంది ఉత్తీర్ణత సాధించి 64.2% ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 128 మంది పరీక్షల హాజరు కాగా 105 మంది ఉత్తీర్ణత సాధించి 82% ఫలితాలు సాధించగా విద్యా సంవత్సరం మృతి విద్య కోర్సులో 103 మంది పరీక్షలకు హాజరుకాగా 91 మంది ఉత్తీర్ణులై 88.3% ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. కాగా కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉత్తమ మార్కుల సాధించినట్లు చెప్పారు బైపీసీలో లీబా సింధోస్ 955 మార్కులు సాధించగా సీఈసీలో అప్సాన 954 మార్కులు, ఎంపీసీలో సుహానా 954 మార్కులు సానియా 913 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా వృత్తివిద్య కోర్సుల్లో సుమియా 980 మార్కులు, వాణి 978 మార్కులు, కల్పన 971 మార్కులు సాధించినట్లు వివరించారు. ఉత్తమ మార్పులు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ అనూరాధా తో పాటు అధ్యాపకులు అభినందించారు.

# అమరజీవి మాజీ ఎమ్మెల్యే కుంజ. బొజ్జీ 4వ వర్ధంతి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగిద్దామని సిపిఎం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. అధ్యక్షతన అమరజీవి కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే. కుంజ బుజ్జి గారి 4వ వర్ధంతి రామవరం పంచాయతీలో గల ఆడి వెంకన్న గూడెం గ్రామంలో జరిగింది. సభకు ముందుగా సీనియర్ నాయకులు కుంజ నాగిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నం రాజులు జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయడం ద్వారా పార్టీని అభివృద్ధి చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు పంకు. సత్తిబాబు, కారం. సుందరయ్య, పోడియం. శ్రీరామ్మూర్తి, వడ్లది. రమేష్, సిరపు. తాతబాబు, మండల కార్యకర్తలు కె. నాగరాజు, సుధీర్, భద్రయ్య, శేఖర్, ఉర్మ. ముత్యాలు, వారి మనవడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంతోనే యువకుడు మృతి చెందాడు

### అధికారులు పైన కేసు నమోదు చేయాలి: సిపిఎం కార్యదర్శి దుర్గారావు

ప్రజాభూమి, జీలుగుమిల్లి

మండలంలోని పి.రాజవరం గ్రామంలో మద్యానికి బానిసై మృతి చెందిన కాకాని వంశీ (24) యువకుడు మృతి చెందడం చాలా బాధాకరం. రాష్ట్రంలో బెల్ట్ షాపులు లేకుండా చేస్తామన్న కూటమి ప్రభుత్వం మండలంలో పంచాయతీకి ఐదు బెల్ట్ షాపులు ఉన్న ఎక్సేంజ్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఉన్నత అధికారులు ఒకసారి ఆలోచించాలి అన్నారు. అధికారులు పైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విచ్చలవిడిగా మధ్య అమ్మకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఎక్సైజ్ అధికారులను ప్రశ్నించారు. వంశీ మృతికి పూర్తిగా ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యమే అధికారులే పర్యవేక్షణ లోపం వల్లే బెల్ట్ షాపులు విరిగిపోయి ఆ మద్యానికి బానిస అయిన యువకుడు మృతి చెందాడని ఆయన అన్నారు. మృతి చెందిన వంశీ కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులు పైన తమ పార్టీ ఆధ్వర్యంలో కార్యచరణ చేపడుతున్నట్లు చెప్పారు.

## ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో మొదటి ర్యాంకులు సాధించిన ఒకే కుటుంబానికి చెందిన గెడ్డం అక్కాచెల్లెళ్లు

ప్రజా భూమి, జీలుగుమిల్లి




మార్చి 2025 లో జరిగిన ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల జీలుగుమిల్లిలో గెడ్డం పండు కుమార్తెలైన ఇద్దరు అక్కా చెల్లెళ్ళు మొదటి ర్యాంకులు సాధించారు. మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షలలో కళాశాల చెందిన గడ్డం పూజ హెచ్ఈసి గ్రూపులో 449/500 సాధించింది. కళాశాల ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరములో అదే కుటుంబానికి చెందిన గడ్డం తులసి హెచ్ఈసి గ్రూపు నుండి 825/1000 మార్కులు సాధించిందినీ కళాశాల ప్రిన్సిపాల్ బోరుగం సతీష్ కుమార్ అన్నారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపు నుండి మొడియం చైతన్య 375/470 సాధించి కళాశాల రెండవ స్థానంలో నిలిచాడు. ఇంటర్ రెండో సంవత్సరంలో జుత్తిక హరిణి హెచ్ఈసి గ్రూపు నుండి కళాశాల రెండవ స్థానంలో నిలిచింది . మొత్తంగా కళాశాల ఫలితాలు ఇంటర్ మొదటి సంవత్సరం 48% రెండో సంవత్సరంలో 73% ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బొరగం సతీష్ కుమార్ ఇంటర్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం లలో మొదటి స్థానాలను పొందిన గడ్డం పూజ మరియు గడ్డం తులసి అలాగే ముడియం చైతన్య జుత్తిక హరిణి లను , మరియు ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు. కళాశాల అద్యాపకులు విద్యార్థులను అభినందించారు .

## కేంద్ర పథకాలను గ్రామస్థాయిలో వివరించాలి

### జోనల్ ఇంచార్జ్ అర్జుల మురళీకృష్ణ


ప్రజా భూమి, కామవరపుకోట



కేంద్ర పథకాలను గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి వివరించాలని కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ అర్జుల మురళీకృష్ణ అన్నారు. భారతీయ జనతా పార్టీ చింతలపూడి అసెంబ్లీ క్రియాశీల సభ్యుల సమావేశము కామవరపు కోటలోని బిజెపి పార్టీ ఆఫీసు నందు నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సమావేశానికి కామవరపుకోట మండల నూతన అధ్యక్షులు ఎస్ఆర్ఆర్ ఎల్ ఎస్ ఎన్ రాజు మరియు ఏలూరు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వేమూరు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. అదేవిధంగా పార్టీ ఆఫీసు నందు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ అర్జుల మురళీకృష్ణ మాట్లాడుతూ క్రియాశీల సభ్యులు అంటే ఏమిటి. క్రియాశీల సభ్యులు పార్టీకి ఏ విధంగా పనిచేయాలి పార్టీ క్రమశిక్షణ ఎలా పాటించాలి అని వివరించారు. ఏలూరు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కీర్తి రాంప్రసాద్ మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెట్టినటువంటి పథకాల గురించి వివరించారు. చింతలపూడి నియోజకవర్గం కన్వీనర్ ఒంటెద్దు యేసు వరప్రసాద్ పాల్గొన్నారు. ఆరు మండలాల అధ్యక్షులు స్టేట్ కౌన్సిల్ సభ్యులు వివిధ మోర్చాల రాష్ట్ర జిల్లా పదాధికారుల క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు. ఆరు మండలాల నుండి క్రియాశీలక సభ్యులు సుమారు 50 మంది పాల్గొన్నారు.

## కామయ్యపాలెంలో సారా తయారీలో వ్యక్తిపై కేసు నమోదు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు ,ఏలూరు జిల్లా వారి సంయుక్త ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల జీలుగుమిల్లి మండలంలో కామయ్యపాలెం గ్రామము లో (కొప్పుల చెరువు గట్టున ) సారాయి తయారీ కి సిద్ధముగా వున్న 200లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసినమని మరియు 5 లీటర్లు సారాయి ని స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తి మీద కేసు నమోదు చేసినామని జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీను బాబు తెలియజేశారు. ఈ దాడులలో ఎస్సై శ్రీ ఎస్ ఎన్ ఎస్ సుబ్రహ్మణ్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాన్ లో తరలిస్తున్న మారుజాతి పుల్ల పట్టివేత

ప్రజాభూమి, బుట్టాయిగూడెం.




వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న మారుజాతి పుల్లను పట్టుకున్నట్లు కన్నాపురం ఫారెస్ట్ సెక్షన్ అధికారి బి.దినేష్ తెలిపారు. కన్నాపురం అటవీశాఖ రేంజ్ కార్యాలయంలో శనివారం ఎఫ్ ఎస్ ఓ దినేష్ విలేకర్లతో మాట్లాడుతూ పి.ఆర్.గూడెం బీట్ అధికారి ఆర్. నవతేజతో కలసి విధులు నిర్వహిస్తుండగా తెల్లవారుజామున రెండు గంటలకు డీసీఎం వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న మారుజాతి పుల్లను పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుకున్న పుల్ల విలువ సుమారు 25 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. వ్యాన్ తో సహా పట్టుకున్న పుల్లను కార్యాలయానికి తరలించినట్లు వివరించారు.

## అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాభూమి బుట్టాయగూడెం.



అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు.

బుట్టాయిగూడెం లోని ఆదివాసి విజ్ఞాన కేంద్రం భావన వద్ద శనివారం అమరవీరులు మాకినేని బసవ పున్నయ్య, కుంజా బుజ్జి ల సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శి తెల్ల రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ పేదల కోసం, కష్టజీవులు, శ్రామికుల కోసం పాటుపడిన నాయకులు కుంజా బుజ్జి అన్నారు. కుంజా బుజ్జి చివరి వరకు తన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని,1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం అమలు కోసం గిరిజనుల పక్షాన ఉండి పోరాడారని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత సమస్యలు, జీవో నెంబర్ 3 అంశాలపై అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో సిపిఎం పార్టీ స్థాపించడంలో ప్రముఖంగా ఉన్న నాయకుల్లో మాకినేని బసవ పున్నయ్య గారు ఒకరిని అన్నారు. కార్మికుల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, మానుకొండ జీవరత్నం, కారం భాస్కర్, పి.నాగేశ్వరరావు, పూనం శేఖర్,చంద్రు బుల్లెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి అనారోగ్యంతోయువకుడు మృతి

**బెల్ట్ షాపులు మూసివేయాలని మృతదేహంతో రోడ్డుపై ధర్నా**

**ఏజెన్సీలో గొలుసు గట్టు మద్యం దుకాణాలు**

**గొలుసు దుకాణాలను ధ్వంసం చేసిన గ్రామస్తులు**





ప్రజా భూమి, జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతంలో మద్యం గొలుసు దుకాణాలు పెట్టు రేగిపోతున్నాయి . కారులలోను మోటార్ సైకిల్ తోనూ వీధి వీధిలో మద్యం సరఫరా చేస్తున్నారు. మూడిపూటల తాగండి ఆరు జబ్బులు తెచ్చుకుండనే విధంగా సాగుతుంది. రాజకీయ నాయకుల ప్రోత్బలం వల్ల అధికారులు కుక్కన పేనుల పడి ఉంటున్నారు. ఎవరు ఎట్లా పోతూనేమి మాకు వచ్చేది మాకు వస్తుంది కదా నిమ్మకుండిపోతున్నారు.

గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడంతో యువకులు మగవారు మద్యానికి బానిసలుగా మారి అనారోగ్యాల పాలు కావడమే కాకుండా ఒక యువకుడు మృతి చెందడంతో గ్రామంలో ఉద్రిక్తతకు దారితీసింది. అసలు తమ గ్రామంలో బెల్ట్ షాపులు వద్దే వద్దని తమ సంసారాలు నాశనం అయిపోతున్నాయని, మగవారు, యువకులు మద్యానికి బానిసై ఆరోగ్యాలు నాశనం చేసుకుంటున్నారని కూలి పనులు చేయలేక ఆరోగ్యం సహకరించక దొరికిన చోట అప్పు చేసి మరి మద్యం తాగి కుటుంబాలను నాశనం చేస్తున్నారంటూ గ్రామస్తులు గగ్గులు పెడుతున్నారు. జీలుగుమిల్లి మండలంలోని పి రాజువారిలో చేసుకున్న ఘటన. ఎక్సైజ్ శాఖ పోలీసులకు స్థానిక పోలీసులకు టోల్ ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే కరువు అవడంతో మద్యం తాగిన వారు మృత్యువాత పడుతూ తమ కుటుంబాలకు తీరని శోకాన్ని నష్టాన్ని మిగిల్చుతున్నారని గ్రామస్తులంతా కోపంతో ఊరంతా ఊగిపోయారు . మద్యం బెల్ట్ షాపులు నిర్వాహకులను ప్రశ్నిస్తే దిక్కున్నచోట చెప్పుకోండి అంటూ తమపైనే దురుసుగా ప్రవర్తిస్తున్నారని కోపోద్రుకులైతున్నట్లు పేర్కొంటున్నారు. అసలు ఆ మద్యలో ఏమి కలుపుతున్నారో కానీ బానిసలుగా మారి పెళ్లి కావలసిన యువకులు కళ్ళముందే అనారోగ్యం పాలై మృతి చెందుతున్నారని అంటున్నారు. గ్రామంలో మరో 10 మంది వరకు అనారోగ్యాన బారిన పడి మరణించేందుకు సిద్ధంగా ఉన్నారని వాపోతున్నారు. మండలంలోని పి రాజవరం గ్రామంలో ఒక యువకుడు వంశి (24) మద్యానికి బానిసై మృతి చెందడంతో గ్రామస్తులు కోపోద్రిక్తులే ఆ యువకుడు మృతదేహంతో జీలుగుమిల్లి- చింతలపూడి రహదారిని ద్విగ్బందించి అధికారులు వచ్చి బెల్టు షాపులను తొలగించే వరకు శవాన్ని తరలించే పరిస్థితి లేదని భీష్మించారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలో పిరాజవరం గ్రామానికి చెందిన కాకాని దుర్గయ్య వెంకాయమ్మకు ముగ్గురు కుమారులు, వీరి రెండో కుమారుడైన వంశీ (24) గత కొంతకాలంగా మద్యానికి అలవాటు పడ్డాడు. ఇందుకు గ్రామంలో ఉన్న నాలుగు బెల్టు దుకాణలే కారణం అని గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రతిరోజు మద్యం సేవించడం వల్ల వంశీ ఆరోగ్యం మరింత క్షీణించడంతో గురువారం జంగారెడ్డి గూడెం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ఎక్కువగా మగవారు మద్యానికి అలవాటు పడ్డారని అన్నారు. కూలి నాలి పనులు చేయలేకపోతున్నారని అన్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలులేవని ఆరోపించారు. గ్రామంలో ఉన్న మహిళలు యువకులు అంతా కలిసి నాలుగు బెల్ట్ దుకాణాలలో ఉన్న మద్యం బాటిళ్లను బయటికి తీసుకువచ్చి రోడ్డుపై ధ్వంసం చేశారు. గ్రామ పెద్దలంతా ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో మాట్లాడి బెల్టు షాపులు తొలగించేందుకు తామంతా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో శాంతించిన గ్రామస్తులు యువకుడి మృతదేహాన్ని ఇంటికి తరలించారు. తమ గ్రామంలో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదంటూ గ్రామస్తులంతా ముక్తకంఠంతో నినాదాలు చేశారు. తమ గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలని, మరణించిన యువకుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఎస్సీ బాలికల వసతి గృహాన్ని పునరుద్ధరించాలి

ప్రజాభూమి, బుట్టాయగూడెం




బుట్టాయగూడెంలో ఎస్సీ బాలికల వసతి గృహాన్ని పునరుద్ధరించాలని కాంగ్రెస్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్ చేశాయి. ఈ మేరకు శనివారం బుట్టాయిగూడెం అంబేద్కర్ కాలనీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శిఎ. ఫ్రాన్సిస్ మాట్లాడుతూ సుమారు 15 సంవత్సరాల క్రితం బుట్టాయిగూడెంలో ఎస్సీ గర్ల్స్ హాస్టల్ ఉండేదని, కొన్ని కారణాల చేత ఈ హాస్టల్ మూతపడిందని చెప్పారు. మండలంలోని బుట్టాయిగూడెం, రెడ్డి గణపవరం, దొరమామిడి, ముప్పినవారిగూడెం, అచ్చయ్యపాలెం, కొమ్ముగూడెం, కెఆర్ పురం, మర్లగూడెం, తదితర గ్రామాల్లోని ఎస్సీ బాలికలకు హాస్టల్ వసతి ఎంతో ముఖ్యమని అన్నారు. అంతేకాదు పోలవరం నియోజకవర్గంలో జీలుగుమిల్లి, ఇతర మండలాల్లో కూడాఎస్సీ బాలికలకు హాస్టల్ వసతి లేదని చెప్పారు. బుట్టాయిగూడెం లో ఉండే హాస్టల్ ని అర్ధాంతరంగా మూసివేశారని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ఎస్సీల చదువులకి ప్రాధాన్యత ఇచ్చి ఈ హాస్టల్ ని పునరుద్ధరించాలని కోరారు. దూర ప్రాంతాలు వెళ్లి ఆడపిల్లల చదువుకోవాలంటే చాలా ఇబ్బంది అవుతుందని, గత 15 సంవత్సరాలుగా మూతబడిన ఎస్సీ గర్ల్స్ హాస్టల్ ని బుట్టాయిగూడెంలో కూటమి ప్రభుత్వం పునరుద్ధరించాలని స్థానిక ఎమ్మెల్యేకి గతంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్. కుటుంబరావు, మైనార్టీ సెల్ నాయకులు ఏసుపాదం, కెవిపిఎస్ నాయకులు టి. రాజు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎన్ శ్యామ్, ఎన్. రాజు, పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో వేలేరుపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభంజనం

ప్రజాభూమి,వేలేరుపాడు:





వేలేరుపాడు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ 2024-2025 సంవత్సరంకు విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నాగేశ్వరావు విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన 2024-2025 ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన వివరాలు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 38 మంది విద్యార్థులకు 36 మంది ఉత్తీర్ణత సాధించారు. 94శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఇంటర్ సెకండ్ ఇయర్ బై. పి. సి లో 22 మంది విద్యార్థులకు 22 మంది ఉత్తీర్ణత సాధించి 100 కి 100 శాతం పాస్ అయ్యారు .ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో 48 మంది విద్యార్థులకు 38 మంది పాస్ ఐనారు. కళాశాల పర్సంటేజ్ ప్రకారం 79 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. బై పి సి లో 21 మందికి 20 మంది, సి ఇ సి లో 10 మందికి 8 మంది విద్యార్థులు పాస్ అయినారు. సెకండ్ ఇయర్ బై పి సి లో కంపేల శైలజ 1000 మార్కులకు 937 మార్కులు సాధించి కళాశాల మొదటి స్థానం, ప్రొద్దుటూరి కిరణ్మయి 926 ద్వితీయ స్థానం,తృతీయ స్థానంలో పొనగంటి ఇలియాన 917 మార్కులు సాధించడం జరిగింది. ప్రథమ సంవత్సరం బై పి సి లో తిమ్మరాజు తేజశ్రీ 440 మార్కులకు 414 మార్కులు ప్రథమ స్థానం,నంబూరి పల్లవి ద్వితీయ స్థానం (372 మార్కులు)తృతీయ స్థానంలో పిట్ట మల్లేశ్వరి (359మార్కులు)సాధించడం జరిగింధని తెలిపారు. మరియు కళాశాల సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.




ఏలూరు స్థానిక లునాని నగర్ లో విజయ మల్టీ స్పెషాలిటీ తల్లి పిల్లల ప్రత్యేక హాస్పిటల్ ను శనివారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. లూనాని నగర్ లో విజయ హాస్పిటల్ లో పిల్లలకు అత్యాధునిక సదుపాయాలతో అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ప్రముఖ విజయ మల్టీస్పెషల్ హాస్పిటల్లో అనుభవజ్ఞులైన డాక్టర్లచే డాక్టర్ బి. ఆనంద్ కుమార్, డాక్టర్ ఎన్. కల్పన, డాక్టర్ బి. చైతన్య, పర్యవేక్షణలో తల్లి పిల్లలకు అన్ని రకాల వైద్య సదుపాయాలతో అందుబాటులో ఉంటాయని తెలియజేశారు.

## మార్కెట్ కమిటీ సభ్యులను సన్మానించిన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్.


ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మార్కెట్ కమిటీ సభ్యులుగా ఇటీవల ఎన్నికైన విఆర్ పురం మండలానికి చెందిన ముత్యాల రామారావు, ఆచంట శ్రీనివాసరావు లను శనివారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ శాలువాలు కప్పి డైరీలను అందజేసి సన్మానించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ ఎదుగుదలకు అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో అహర్నిశలు శ్రమించి ఎన్నో పదవులను పొంది కూడా పార్టీ ఆదేశించిన మేరకు మార్కెట్ కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం చాలా సంతోష దాయకమన్నారు. ప్రజా సేవలో నిత్యం ముందుండి రైతాంగానికి కార్మిక వర్గానికి అండదండలుగా వీరి పదవులు వినియోగించాలని పార్టీ అధిష్టానం మేరకు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యుల విధివిధానాలు ముమ్మందు అభివృద్ధి బాటలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి బొర్రా నరేష్. ఐ టి డి పి కన్వీనర్ ఎం సిద్దు. బొర్రా నరసింహారావు. దేవస్థానం చైర్మన్ ఆదినారాయణ. శ్రీ రామగిరి సుధాకర్, చంద్రశేఖర్, పి సుదర్శన్, మల్లికార్జునరావు, హై స్కూల్ చైర్మన్ ఎం శంకర్ రావు, ఎం వెంకన్న పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల సమస్యలపై మంత్రి నారా లోకేష్ ని కలిసిన వి గాంధీ బాబు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



పోలవరం ప్రాజెక్టు (ఇందిరా సాగర్ ప్రాజెక్టు) వి.ఆర్. పురం, కూనవరం మండలముల నిర్వాసితుల సమస్యల పై మంత్రి నారా లోకేష్ బాబును, మాజీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు, ఏ ఎస్ డి ఎస్ సంస్థ డైరెక్టర్ వి. గాంధీబాబు శుక్రవారం కలిసి నిర్వాసితుల సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందించారు. వాటిలో ముఖ్యంగా వి. ఆర్ పురం మండలం లో ఉన్నటువంటి కొండా రెడ్డి లు సాగు చేసినటువంటి పోడు భూములకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇంకా పెండింగ్ లో కొన్ని ఉన్నాయని, వాటిని ఇచ్చే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, భూమి కి భూమి చూపించారు అది సాగునకు అనుకూలంగా లేదు అధికారులకు ఎన్ని సార్లు తెలియజేసిననూ పరిష్కారం కాలేదనీ, పునరావాస గ్రామానికి వెళ్లినప్పుడు అక్కడకు వెళ్ళిన తదుపరి ఇబ్బందులు గురించి రైతులు ఆందోళన చెందుతున్నారనీ, ప్రజలకి ఇచ్చిన భూమిని ఎన్ఆర్ఈజీఎస్ నాబార్డ్ నిధులతో సాగులోకి తీసుకు వచ్చినట్టు అయితే నిర్వాసిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందనీ తెలిపారు. పోలవరంలో టూరిజం కూడా భాగం కాబట్టి అక్కడ నిర్వాసితుల గ్రామంలో యువతకి స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా టూరిజం పై హోటల్ మేనేజ్మెంట్, టూరిజం గైడెన్సర్ ఇచ్చినట్టు అయితే అక్కడ ఉన్న యువతకు ఇందులో ఉపాధి చేకూర్చినట్టు అవుతుందనీ తదితర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు.

## బోడపాటి కాంతానికి గౌరవ డాక్టరేట్ అవార్డు

ప్రజాభూమి తుని




కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం వీరవరపు పేటకు చెందిన సామాజిక సేవ దృక్పథంతో సమాజానికి ఏదో చేయాలనే దృక్పథంతో బోడపాటి కాంతం శ్రీకాంత్ స్పీచ్ తెరపి ఇయర్ రింగ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఎంతోమంది మన్ననలు పొంది అనేక రకాల సేవ అవార్డులు తీసుకుని ఆఫ్రికాలోని ఎపిక్ బైబిల్ మిషన్ వారితో గురువారం విశాఖపట్నంలో ఎ పిక్ బైబిల్ మిషన్ వారి ద్వారా వందన ఆర్గనైజేషన్ రాష్ట్రంలోని పలు సేవా కార్యక్రమంలో నిమగ్నమైన వారిని గుర్తించి తుని పట్టణానికి చెందిన బోడపాటికి కాంతం గత 30 సంవత్సరాలుగా చేసిన సేవా కార్యక్రమాలు గుర్తించి ఆమెకు గౌరవ డాక్టరేట్ అవార్డును అందించారు. ఆమెకు అవార్డు రావడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఆమెని సన్మానించుకున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ప్రజభూమి తుని



కాకినాడ జిల్లా తుని పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ భక్త కోదండ సీత రామాంజనేయ స్వామి వారి ఆలయంలోస్వామి వారి ఆలయం దగ్గర హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే పురోహితులు స్వామివారికి ప్రత్యేక పూజలు పంచామృతాలతో అభిషేకాలు, నిర్వహించారు. ఉదయం నుండి కూడా భక్తులు క్యూ లైన్లోభారీ సంఖ్యలో వేచి ఉన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన అఖిల్ జూనియర్ కళాశాల విద్యార్థిని బొల్లు మణి శ్రీ

### 464 మార్కులతో మండలం ఫస్ట్ సాధించడంతో అభినందించిన అధినేత ఇనకోటి గంగాధర్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రత్తిపాడు అఖిల్ జూనియర్ కళాశాల విద్యార్థిని బొల్లు మణి శ్రీ మండల స్థాయిలో సత్తా చాటి ప్రధమ స్థానంలో నిలిచిందని కళాశాల అధినేత ఇనకోటి గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు149 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 135 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని,సెకండియర్ పరీక్షలకు 160 మంది హాజరు కాగా 142 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపీసీ) ఫలితాల్లో బొల్లు మణి శ్రీ 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి మండలంలో ప్రధమ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అఖిల్ జూనియర్ కళాశాల అధినేత ఐనకోటి గంగాధర్ తో పాటు అధికారులు,అధ్యాపకులు,నాయకులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



స్థానిక విద్యుత్ విద్యుత్ సబ్ స్టేషన్ జరిగిన రోడ్డు ప్రమాదంలో బుద్దాని సూరిబాబు (36 ) అనే యువకుడు మృతి చెందాడు. శుక్రవారం మధ్యాహ్నం నేను బైకులు గుద్దుకోవడంతో ఏలేశ్వరం పట్టణానికి చెందిన గొల్లలమెట్ట లో నివాసముంటున్న బుద్దాని సూరిబాబు కి భార్య లక్ష్మీ ప్రసన్న తో పాటు ఇద్దరు అమ్మాయిలు సంతానం గా ఉన్నారు. బుద్దాని సూరిబాబు లారీ డ్రైవర్ గా పని చేస్తున్నట్లు.పనిమీద ఏ పి ఓ 5డి ఎక్స్ 5705 నెంబర్ గల మోటార్ సైకిల్ పై ఇంటి నుంచి బయలుదేరి ఏలేశ్వరం సెంటర్ కు వెళ్ళుచుండగా దారిలో నర్సీపట్నం వెళ్ళు రోడ్డుమీద కరెంట్ ఆఫీస్ ఎదురుగా వెళ్లేసరికి వెనుక నుండి అనగా సి. రాయవరం వైపు నుంచి ఏలేశ్వరం వైపు వస్తున్న ఇద్దరు అసాములుఏ పి 39 జె యూ 7386 నెంబర్ గల బండిని స్పీట్ గా జాగ్రత్తగా నడిపి బుద్దాని సూరిబాబు మోటార్ సైకిల్ గుద్దగా రెండు బైకులు అసాములు బండితో పాటుగా రోడ్డుమీద పడిపోగా బుద్ధాన్ని సూరిబాబు తలకు బలమైన రక్తపు గాయం తగిలి వైద్యం పొందుతూ రాత్రి 11 గంటలకు చనిపోయినట్లు సూరిబాబు భార్య రిపోర్టు ఇవ్వగా కేసు నమోదు చేసారు.

## ఇంటర్ ఫలితాల్లో ఒమ్మంగి ఎస్ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాల ప్రతిభ

ప్రజా భూమి ప్రత్తిపాడు,

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి ఎస్ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటరాని అధినేత సుంకర వీరబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.అమరాది శ్రావ్య ఎంపీసీలో 1000 మార్కులకు గాను 970 మార్కులు,దోనే చక్రలక్ష్మి 950 మార్కులు సాధించి ప్రతిభ చూపారని తెలియజేశారు.ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో కర్నీడి మౌనిక,దాడిశెట్టి చంద్రకళ 470 మార్కులు గాను 457 మార్కులు సాధించి సత్తా చాటరాని తెలియజేశారు.అలాగే రామిశెట్టి సుభాషు,గంద్రేడి పావని,తోలేటి శ్రీ లక్ష్మి కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులని కళాశాల అధినేత సుంకర వీరబాబులతో పాటు అధ్యాపకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మీడియాకు సంకెళ్ళు వేయవద్దు అక్రమ కేసులు ఎత్తివేయాలి

### సాక్షి పై నమోద చేసిన కేసు ఉపసంహరించాలి

ప్రజాభూమి అమలాపురం

ఆంధ్రప్రదేశ్ సాక్షి మీడియా ఎడిటర్ ఆర్.ధనుంజయ్ రెడ్డి తో పాటు మరికొందరిపై ప్రభుత్వం అక్రమంగా నమోదు చేసిన కేసులను సత్వరమే ఉప సంహరించుకోవాలని అమలాపురం ప్రెస్ క్లబ్ నేతలు డిమాండ్ చేసారు. అక్రమ కేసును ఎత్తి వేయాలని కోరుతూ శనివారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులు వివిధ గ్రామాల విలేకరులు వినతిపత్రం అందజేసారు. మీడియా ప్రతినిధులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సమంజసంకాదని, నిజాలను నిర్భయాలను ప్రచురిస్తూ, వాస్తవాలను వెలుగులోకి తీసుకు వస్తున్న సాక్షి పై ప్రభుత్వానికి అక్కసు తగదని మీడియా ప్రతినిధులు పేర్కొన్నారు. ఇటీవల విలేకరులపై దాడులు పెరిగిపోయాయని అక్రమ దాడులు అరికట్టాలని ఈ మేరకు వినతి పత్రాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాల అధికారికి అందజేసారు.. దీనిపై ఏవో సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అమలాపురం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వివిధ జర్నలిస్ట్ సంఘాల నేతలు పాల్గొన్నారు.



## తిరుమల వెంకటేశ్వర స్వామికి తల నీలలు సమర్పించిన టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆలయంలో ఆయన తలనీలాలు సమర్పించారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని రంగనాయక మండపంలో ఆయనకు శ్రీవారి శాస వస్త్రం కప్పి వేద పండితుల ఆశీర్వాదం అందించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని, స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఆయన వెంట గండేపల్లి మండలం మురారి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజు, రాజు తనయుడు సుంకవిల్లి మణికంఠ వెంకట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పిఠాపురం పాత గయ క్షేత్రంలో వైభవముగా చండీ హెూమము

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం శ్రీ ఈ రాజరాజేశ్వరి ఉమా కుక్కుటేశ్వర స్వామివారి దేవస్థానం నందు ప్రతీ పౌర్ణమికి జరుగుచున్న చండీహెూమంలో శనివారం రూ.1,116/- చెల్లించి, ఆరు జంటలు, రూ. 200/- చెల్లించి తొమ్మిది జంటలు పాల్గొన్నారు. సమస్త పూజా ద్రవ్యములను దేవస్థానమువారే సమకూర్చడముతో పాటు, కండువా, రవికెలగుడ్డలను అంద జేశారు. ఈ చండీ హెూమం వలన ధన, ధాన్య, ఐశ్వర్య, విజయ, కీర్తి, సంతోష సిద్ది, మరియు సర్వ బాధల నుండి విముక్తి కొరకు ఈ హెూమము శ్రేయోదాయకమని, ప్రతి ఒక్కరూ ప్రతి పౌర్ణమికి చండీ హెూమము నందు పాల్గొని అమ్మవారి శుభాశీస్సులు పొందాలని పండితులు వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ, అల్లంరాజు చంద్రమౌళి కోరారు. ఈ చండీ హెూమం నందు పాల్గొన్న అందరికీ దేవస్థాన నిత్యాన్నదాన ట్రస్ట్ నుండి అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ సహాయ కమీషనరు %ఒ% కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో పిఠాపురం బాక్సర్స్ రెండు పథకాలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో పిఠాపురం బాక్సర్స్ రెండు పథకాలు సాధించిన బాలికలు. ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ వెంకటేశ్వరరావు పర్యవేక్షంలో శనివారం విశాఖపట్నం పోర్టు స్టేడియంలో జరిగిన 7వ రాష్ట్రస్థాయి యూత్ ఉమెన్ బాక్సింగ్ పోటీలలో 80ం కేజీల ఓపెన్ విభాగంలో జే ఐశ్వర్య సూర్య దీపిక రజిత పథకం. 70 కేజీల విభాగంలో ఏ ఎస్ ఎస్. వైష్ణవి కాంస్య పథకం సాధించారు అని కోచ్ పి. లక్ష్మణరావు తెలిపారు ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం కూటమి నాయకులు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి శ్రీనివాస్ కుమార్.ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు కే పద్మనాభం అభినందనలు తెలిపారు

## ఇంటర్ ఫలితాలలో జగ్గంపేటఅక్షర కాలేజ్ విజయభేరి

### ఎంపీసీలో 470 మార్కులకు 465 మార్కులు సాధించిన కాకి కావ్య కీర్తన

### ఇంటర్ ఫలితాలలో 81% విద్యార్థుల ఉత్తీర్ణత అక్షర కాలేజ్ ప్రతిభ


ప్రజా భూమి జగ్గంపేట



ఇంటర్ పరీక్ష ఫలితాలలో జగ్గంపేట అక్షర కాలేజ్ విజయభేరి మోగించింది. జూనియర్ ఇంటర్ 470 మార్కులకు 465 మార్కులు సాధించి జగ్గంపేట నియోజకవర్గం ఫస్ట్ వచ్చిన కాకి కావ్య కీర్తనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన అక్షరా కాలేజ్ కరస్పాండెంట్ ఆళ్ల రవి కిషోర్, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్. 470 మార్కులకు, 465, 464, 463, 462 మార్కులు సాధించిన అక్షర విద్యార్థులు జూనియర్ బైపీసీలో 440కి 429 సాధించిన సారిపల్లి యువనిక, జూనియర్ సీఈసీలో 500 కు 485 మార్కులు సవితల అంజన లను ఘనంగా సత్కరించు శుభాకాంక్షలు తెలియజేశారు. అక్షర కాలేజ్ సెకండియర్ ఇంటర్లో 1000 మార్కుల కుగాను 981,980,979 వరస మార్కులతో ఇంటర్ విద్యార్థులు వి జ య ం ద ం బి బి వోగించార నియాజమాన్యం అన్నారు. జూనియర్ ఇంటర్లో400 పైగా మార్కులు 92 మంది విద్యార్థులు సాధించారని సెకండ్ ఇంటర్లో 900 పైగా మార్కులు 72 మంది విద్యార్థులు సాధించారని వీరందరికీ అక్షర కాలేజీ చైర్మన్ పాఠం శెట్టి సతీష్ , కరస్పాండెంట్ ఆళ్ల రవి కిషోర్, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్ అక్షర కాలేజ్ సిబ్బంది శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ ప్రజ్ఞ ఎస్ ఎస్ వి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు.

ప్రజా భూమి జగ్గంపేట

ఈరోజు విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో శ్రీ ప్రజ్ఞ ఎస్ ఎస్ వి జూనియర్ కళాశాల విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించారని విద్యా సంస్థ ఛైర్మన్ బండారు నాగబాబు తెలిపారు. ఇంటర్ బై పి సి మొదటి సంవత్సరంలో గోల్తి కృష్ణవేణి 434 /470 సాధించి జగ్గంపేట మండలంలో అధిక మార్కులు సాధించినట్లు డైరెక్టర్ మట్టే శ్రీనివాసరావు తెలిపారు. ఎం పి సి లో కొమాకుల లోహిత్ 463/470 మార్కులు సాధించినట్లు తెలిపారు.స్థాపించిన మొదటి సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఏకైక విద్యాసంస్థ గా నిలిచిందని తెలిపారు.విద్యార్థులను స్థానిక టిడిపి నాయకులు జీను మణిబాబు ,అధ్యాపకులు,తదితరులు అభినందించారు

## దేవినేని వారి వివాహ నిశ్చితార్థ మహెూత్సవానికి హాజరైన మాజీ జడ్పీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు అన్నపూర్ణ దంపతుల కుమారుడు దేవినేని నిహార్ నర్మదా ల వివాహ నిశ్చితార్థ మహెూత్సవం విజయవాడ ఏ కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహం నిశ్చితార్థ మహెూత్సవానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ హాజరై నిహార్ నర్మదలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులుఅడబాల వెంకటేశ్వరరావు, కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, భూపాలపట్నం ప్రసాద్, తూము కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓడలరేవు లో ఓఎన్జీసి ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలి..ఎంపీ గంటి హరీష్ మధుర్

ప్రజాభూమి అమలాపురం



ఓడలరేవు గ్రామస్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలిఓఎన్జీసి అధికారులకు ఎంపీ ఆదేశాలు...అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం,ఓడలరేవు గ్రామస్థులు ఓఎన్జీసీ ఉద్యోగాలలో స్థానికులకు ప్రాధాన్యం కల్పించాలని,గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ హక్కుల సాధన కోసం చేపట్టిన దీక్షా శిబిరాన్ని అమలాపురం ఎంపీ జీఎం హరీష్ బాలయోగి సందర్శించారు.వారికి సంఘీభావం తెలుపుతూ,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఓఎన్జీసీ యాజమాన్యంతో చర్చించి గ్రామస్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.జిల్లా వ్యాప్తంగా దీర్ఘకాలంగా ఉన్న ఈ తరహా డిమాండ్ల పరిష్కారానికి ఓ ఎన్ జీ సి యాజమాన్యం సరైన,శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలని కోరారు.అవసరమైతే ఈ విషయాన్ని కేంద్ర శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

## ఇంటర్మీడియట్ లో ఏపీ బాలయోగి గురుకులం ఏలేశ్వరం విద్యార్థుల ప్రతిభక అమోఘం ప్రిన్సిపాల్ చంద్ర శారద

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏపీ బాలయోగి గురుకులం, యలేశ్వరం మరోసారి విద్యా రంగంలో తన ప్రతిభను చాటుకుంది. ఇంటర్మీడియట్ పరీక్షల్లో 56 మంది విద్యార్థులు హాజరై, అందరూ ఉత్తీర్ణత సాధించడంతో 100 శాతం ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేసింది.ఈ పరీక్షల్లో 48 మంది విద్యార్థులు 'ఏ ' గ్రేడ్ (23ం25) సాధించగా, మరో 8 మంది 'బి ' గ్రేడ్ (5ం3) సాధించారు. ఇది గురుకులం అధ్యాపకుల మరియు విద్యార్థుల కృషికి నిదర్శనం.ఉత్తమ మార్కులతో నిలిచిన టాపర్లు గా ఎం. అనూష ఆలేఖ్య 965ఎం. హర్షిత ప్రావల్లిక %-% 951వి. దీపిక %-% 941ఇది మాత్రమే కాకుండా, ఇప్పటివరకు నాలుగు మంది విద్యార్థులు జె ఈ ఈ నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల కోసం ఎంపిక కావడం గర్వకారణం గా ఉందన్నారు. గురుకులం యాజమాన్యం, అధ్యాపకులు విద్యార్థుల కృషితో ఈ విజయాలను సాధించ గలిగామని ప్రిన్సిపల్ చంద్ర శారద పేర్కొన్నారు. అధ్యాపక బృందాన్ని ఆమె అభినందించారు

## ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర నిర్మాణానికి విరాళమిచ్చిన వెదురుపాక అప్పన్నబాబు కుటుంబ సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు,



ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకుని వివేకానందుని విగ్రహం సమీపంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మాణమవుతున్న ఆంధ్రా భద్రాద్రి శ్రీరామనామ క్షేత్ర నిర్మాణానికి ప్రత్తిపాడు గ్రామానికి చెందిన వెదురుపాక అప్పన్నబాబు కుటుంబ సభ్యులు నల్లమిల్లి చెంచు అబ్బాయి,సుబ్బలక్ష్మి దంపతులు 5116 రూపాయలు,కేశనకుర్తి వెంకటేశ్వరరావు,వెంకటలక్ష్మి దంపతులు 5116 రూపాయలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులైన పత్రి రమణ,పచ్చారి సూర్యప్రసాద్,నేతి శ్రీనివాసరావులకి అందచేసారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అప్పన్నబాబుని శాలువా కప్పి సన్మానం చేసారు.ఈ సందర్భంగా పత్రి రమణ మాట్లాడుతూ క్షేత్ర నిర్మాణానికి తమ వంతు సహకారం అందించిన వెదురుపాక అప్పన్న బాబు కుటుంబ సభ్యులని అభినందిస్తూ ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర నిర్మాణంలో ప్రతి ఒక్కరూ విరాళాలు ఇచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములై రాములోరి కృపా కటాక్షాలకు పాత్రులవ్వాలని కోరారు. వెదురు పాక అప్పన్న బాబు మాట్లాడుతూ తమ ప్రత్తిపాడు గ్రామంలో ఆహ్లాదకర వాతావరణంలో నిర్మితమవుతున్న ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర నిర్మాణంలో పాలుపంచుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని,ఈ క్షేత్ర నిర్మాణానికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిరిపిరెడ్డి సూర్యనారాయణ, సైతన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# ఇంటర్ ఫలితాలలో అమలాపురం ఆదిత్య కళాశాల ప్రతిభ

ప్రజాభూమి అమలాపురం

ఇంటర్మీడియట్ విద్యామండలి శనివారం విడుదల చేసిన ఫలితాల లో మొదటి, రెండో సంవత్సరం ఫలితాలలో అమలాపురం ఆదిత్య జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి ఎస్ వి ఎస్ చలపతిరావు తెలిపారు..ప్రథమ సంవత్సరం ఎం.పి.సి ఇంగ్లీషు మీడియంలో యాళ్ళ ప్రసన్నాంబిక, బళ్ళ లక్ష్మీ సంజన 470 మార్కులకు గాను 466, మురుకూరి నందిని 465, ఆరుగురు విద్యార్థులకు 464, ఏడుగురు విద్యార్థులకు 463, నలుగురు విద్యార్థులకు 462, నలుగురు విద్యార్థులకు 461, ముగ్గురు విద్యార్థులకు 460 అత్యుత్తమ మార్కులు సాధించగా... ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకుగాను శీలం గీతిక 989, వదలి శ్రీశాంత్ 987, మహ్మద్ నఫీలరిజ 985 అత్యుత్తమ మార్కులు సాధించినవారిలో ఉన్నారు. జూనియర్ బైపిసిలో 440 మార్కులకుగాను మహ్మద్ నగీన 434 మార్కులు, సీనియర్ బైపిసిలో 1000 మార్కులకు గాను గెల్లా ధనలక్ష్మి ప్రియ 976 మార్కులు సాధించిందని పేర్కొన్నారు. ఈ ఫలితాలతో కళాశాలలో 91 ఉత్తీర్ణతా శాతం విద్యార్థులు సాధించారని ఆయన తెలిపారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ శ్రీ నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ శ్రీ నల్లమిల్లి కృష్ణ దీపక్ అధ్యాపక బృందం అభినందించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ప్రథమ సంవత్సరంలో.56 శాతం ద్వితీయ సంవత్సరంలో 82 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

# జిల్లా ద్వితీయ,మండలం ప్రధమ స్థానం సాధించిన కాజులూరు విద్యార్థిని




ప్రజాభూమి, కాజులూరు.

శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కాదా హాసిని తన ప్రతిభను కనబరిచి కాకినాడ జిల్లాలో ద్వితీయ స్థానం కాజులూరు మండలంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని ఔరా అనిపించి తన సత్తా చాటుకుంది. కాదా హాసిని ఎంపిసి గ్రూపులో 1000 మార్కులకు గాను 976 మార్కులు సాధించింది .దీంతో కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాసిని సాదించిన రేంకులుతో ఆ కళాశాలకు ఒక గుర్తింపు నిచ్చింది.ఇక్కడ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు.ఇంటర్ ద్వితీయ సంవతరంలో 93 మంచి పరిక్షకు హాజరు కాగా 66 మంది ఉత్తీర్ణత సాధించి 71శాతం ఉత్తీర్ణత సాధించారు.అలాగే మొదటి సంవత్సరం 84మంది విద్యార్థులకు గాను 42 మంది ఉత్తీర్ణత సాధించి 50 శాతం ఫలితాలను సాదించారు.ఉత్తమ పలితాలను సాధించిన కళాశాల విద్యార్దులను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ,అధ్యాపక బృదం,సిబ్బంది గ్రామ పెద్దలు ఈసంధర్బంగా అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన వికాస్ కళాశాల విద్యార్థులు.





ప్రజాభూమి,రామచంద్రపురం .

రామచంద్రపురం పట్టణంలో గల వికాస్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి విజయభేరి మ్రోగించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ వెంకటరమణ, ప్రిన్సిపాల్ ఝాన్సీ లక్ష్మి లు పేర్కొన్నారు. ఎంపిసి గ్రూపునందు 470 మార్కులకు గాను శుభశ్రీ 452, పెద్దిరెడ్డి పరిమళ సత్యశ్రీ 452, రాయుడు భార్గవి 451. ఇళ్ళ దివ్యశ్రీ 449, కొర్ల విజయ హారిక 449, యమ్.డి. దుల్ కర్నీ సహెదా 449, మెండి పావని 447, కుడిపూడి లక్ష్మీశ్రీ 435, యర్రంశెట్టి వీరపవన్ చంద్ర 429, రంకిరెడ్డి ఆనంద్ 429, రాయుడు అనూష 428, కాంద్రేగుల గీతాశ్రీ 419, తేతల సాయి ప్రసన్న 415, గెద్దాడ మనీషా 408,, బైపిసిలో 440 మార్కులకు గాను లంక హేమ 423, దొమ్మేటి వీరలక్ష్మీ ప్రసన్న 402, సిఇసిలో లో 500 మార్కులకు గాను కోసూరి మౌనిక 384, గుత్తుల రమ్యశ్రీ 340 మార్కులు సాధించారని తెలిపారు.అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపిసి గ్రూపునందు 1000 మార్కులకు గాను అరసవిల్లి దివ్యదుర్గ 957, వాసంశెట్టి శశి చాందిని సత్య 942, టీపర్తి నవ్యమాధురి 860, పంపన సిరిసంధ్య 850, బైపిసిల బోనగిరి వీరదుర్గా ప్రమీళ 977, పాము హేమంతకుమార్ 943, సంగడాల అనూష 908, సిఇసిలో సలాది స్నేహ అపర్ణ 911, కొప్పిశెట్టి తేజశ్వీ శరణ్య 892, ఒకేషనల్ ఎస్ఇసిలో బోనం ఉషామహాలక్ష్మిమణి 931, మల్లిరెడ్డి యమున 925, మేడిశెట్టి గీతిక 924, పెంకే లక్ష్మీ ప్రసన్న 910, మార్కులు సాధించారని తెలిపారు ఈసంధర్బంగా. అధ్యాపకులకు, విద్యార్థులకు తల్లిదండ్రులకు కరస్పాండెంట్ వెంకటరమణ,ప్రిన్సిపాల్ ఝాన్సీ లక్ష్మి కృతజ్ఞతలు తెలిపి విద్యార్థులను అభినందించారు..

# డ్రాపౌట్స్ ను పాఠశాలల్లో చేర్పించాలి: సిఎంఓ చామంతి

ప్రజాభూమి సామర్లకోట,



విద్యాశాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి తల్లిదండ్రులను చైతన్య పరచి బడిఈడు పిల్లలు అందరిని బడిలోనే ఉండేలా చర్య తీసుకోవాలని జిల్లా కమ్యూనిటీ మొబలైజ్ ఆఫీసర్ చామంతి నాగేశ్వర రావు అన్నారు. ఇటీవల డ్రాప్ బాక్స్ లో ఉన్న విద్యార్థులను మరలా పాఠశాల లో చేర్చుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, వారిని భౌతికంగా ఆయా పాఠశాలల రికార్డులు విద్యార్థులను పరిశీలించి బోగస్ ఎన్రోల్మెంట్ లేకుండా ప్రత్యేక తనిఖీ బృందాల ద్వారా పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ సందర్భంగా సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ ను సిఎంఓ సందర్శించి విద్యార్థుల చేరికలను ధ్రువపరిచారు. అదే విధంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల మరికొన్ని పాఠశాలలను కూడా విజిట్ చేశారు. ఆన్లైన్ లో నమోదయిన విద్యార్థులు ఖచ్చితంగా పాఠశాల లో ఉండాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు సౌకర్యాలు విద్యార్దులకు కల్పిస్తున్న దృష్ట్యా బడిలో చేరికలు ఎక్కువగా ఉండేలా హెచ్ ఎం లు, టీచర్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట మండల విద్యా శాఖాధికారులు వై శివరామ కృష్ణయ్య,పి పుల్లయ్య , హెచ్ఎం లు తోటకూర సాయిరామ కృష్ణ, యు మీనా మాధురి, తనూజ, టీచర్లు హనుమంతరావు, బేబీ రాణి, బి శ్రీలక్ష్మి తదితరులున్నారు.

# కవల పిల్లలతో మంత్రి సుభాష్ సరదాగా కాసేపు. ఆర్థిక సహాయం ఆట వస్తువులు అందజేత

ప్రజాభూమి,రామచంద్రపురం.



నిత్యం పని ఒత్తిడితో క్షణం తీరిక లేకుండా గడిపే మంత్రి సుభాష్ ఇటీవలే పుట్టిన కవల పిల్లలను చూసి ముద్దు చేశారు. కొంత సమయం బోసి నవ్వుల చిన్నారులతో గడిపి సేద తీరారు.ఈ సంఘటన రామచంద్రపురం గుబ్బలవారి పేటలో చోటుచేసుకుంది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా వాసంశెట్టి సుభాష్ తన దైనందిన జీవితంలో బిజీ బిజీగా గడుపుతుంటారు. ఎంత పని ఒత్తిడిలో ఉన్నా నియోజవర్గంలోని ప్రజల్లో ఎవరికి కష్టం వచ్చినా, నేనున్నా అంటూ వెళ్లి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఆయనకు అలవాటుగా మారింది. ఇలా చెయ్యటం తనకు చాలా సంతృప్తిని ఇస్తుంది అంటారు మంత్రి సుభాష్. ఇదే కోవలో శనివారం సాయంత్రం గుబ్బలవారి పేటలో ఇటీవల వాసంశెట్టి లక్ష్మీకుమారి ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చారు. ఆమెను పరామర్శించేందుకు మంత్రి సుభాష్ వెళ్లి కొద్దిసేపు సామాన్య వ్యక్తిలా మారిపోయారు. ఇరువురు కవల చిన్నారులను చూసి సంతోషంతో ఎత్తుకొని కొంచం సేపు ముద్దు చేశారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు, మంత్రి వెంట ఉన్న కూటమి నాయకులు కొంతసేపు ముసి ముసిగా నవ్వుకున్నారు. రాష్ట్రానికి మంత్రి అయినా తానూ ఒక తండ్రే కదా, పైగా మంత్రి సుభాష్ కి కూడా కవల పిల్లలు అంటూ గుర్తు చేసుకున్నారు. అనంతరం మంత్రి సుభాష్ లక్ష్మీ కుమారి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని వెంటనే రూ.10 వేలు ఆర్థిక సహాయం చేసి, పిల్లల ఆటల పరికరాలు అందించారు. చిన్నారులను వేసవి దృష్ట్యా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా తానున్నానంటూ భరోసా ఇచ్చారు. అనుకోని విదంగా జరిగిన ఈ సంఘటన పట్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫలితాల్లో మోడరన్ విజయ దుందుభి .పట్నంలో టాపర్గా నిలిచిన మోడరన్.

ప్రజాభూమి,రామచంద్రపురం.



శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మోడరన్ జి ఆర్ సి జూనియర్ కాలేజ్ మరోసారి అత్యుత్తమ ఫలితాలతో పట్టణ అగ్రగామిగా నిలిచినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సెకండ్ ఇయర్ ఎంపీసీ గ్రూప్ నందు పి. భారతి-987,డి. సత్య నీరజ-986,బి. జస్వంత్-986,డి. శ్రీ అంజి-984,బి. తరుణ్ కుమార్-984,కె. కీర్తిక-983,వి. శ్రీ మహతి-982,ఎస్. కీర్తన-982,జి. వి. సాయి దుర్గా-982,పి. కె. సూర్య ఉదయ్-981మార్కులుసెకండ్ ఇయర్ బైపీసీ గ్రూప్ నందు పి.ఎల్. సత్య శ్రావ్య-980,సెకండ్ ఇయర్ సిఈసి గ్రూప్ నందు కె. రమ్య-972,ఎంఈసి గ్రూప్ నందు జి. జయ చంద్రిక-972 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్ నందు జి. పూజిత-465,కె లక్ష్మి సత్య-464,సి. హెచ్. భాగ్యశ్రీ 464,బి. సంధ్య-464,ఎ. మనోజ్-463,పి. సంజన-463,టి. రమ్యశ్రీ-463,ఎన్. కౌశిక్-461,ఎం. మౌనిక-461,పి. వైష్ణవి-461,ఎ. దుర్గా సాయి సుజి-461,సి. హెచ్ శ్రీరామ్-460,జె. ముకుంద ప్రియ-460 అలాగే బైపీసీ గ్రూప్ నందు కె. గీతాశ్రీ 433,ఎం. ఆశీరా రావు 432,సిఈ సి గ్రూప్ నందు ఎం. కామేశ్వరి. -475 రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి మరోసారి మోడరన్ విజయ పతాకం ఎగురవేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రిన్సిపల్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ అకాడమిక్ మార్కులతో పాటు, జేఈఈ,నీట్, ఎంసెట్ నందు తమ విద్యార్థులు అత్యుత్తమ పలితాలు సాధించడం సంతోషదాయకమన్నారు. గ్రామీణ నేపథ్యంతో కూడిన విద్యార్థులను ఇంటర్మీడియట్లో రాష్ట్రస్థాయి ర్యాంకర్లుగా తీర్చిదిద్దే అత్యుత్తమ అకాడమిక్ ప్లానింగ్ తో విద్యా బోధన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించేలా తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని,విజేతలైన విద్యార్థులను అధినేత జి.వి. రావు ప్రిన్సిపల్ సిహెచ్ రాజేష్ అభినందించారు. కార్యక్రమంలో ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ పి సూర్య ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్ శ్రీనివాస్, మోడరన్ ఇంటర్మీడియట్ స్టాప్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు.

## కలెక్టర్ ఆదేశంతో కదిలిన యంత్రాంగం




ప్రజాభూమి,కాజులూరు.

కాకినాడ జిల్లా కాజులూరు మండలం శీల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో వేసిన సీసీ రోడ్డును ఈనెల 6వ తేదీ ఆదివారం ధ్వంసం చేయడంపై గ్రామంలో వివాదం చోటుచేసుకుని చర్చనీయంగా మారింది .దీంతో "పవన్ ఆశయానికి తూట్లు" సీసీ రోడ్డు ధ్వంసం అన్న ప్రజాభూమి దినపత్రికలో వెలువడిన కథనం శుక్రవారం వెలుగులోకి తీసుకురావడంతో ఆకథనానికి జిల్లా యంత్రాంగం స్పందించింది. దీంతో కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆదేశాలతో సంబందిత శాఖ అధికారులు స్పందించారు .ఈమేరకు గొల్లపాలెం పోలీస్ స్టేషన్లో రోడ్డు ధ్వంసం చేసిన, వాసిరెడ్డి కృష్ణ మూర్తి వాసిరెడ్డి మురళీకృష్ణ పై ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. ఈవిషయంలో నాటినుండి గ్రామంలో పలువురు తెరవెనుక నుండి చేసిన మంతనాలు సైతం పటాపంచలయ్యాయి.గ్రామంలో గత జనవరి నెలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిగింది. తమ స్థలంలో రోడ్డు వేశారన్న నెపంతో నిధులు సమాచారంగల సిమ్మెంట్ దిమ్మను పగలుకొట్టి అంతటితో ఆగకుండా కొంతమేర సిమ్మెంట్ రోడ్డుకు సైతం ధ్వంసం చేశారు. విషయం అదికారులుకు తెలియడం గొల్లపాలెం పోలీస్ స్టేషన్లో ఎంపీడీవో జె.రాంబాబు ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి హేమదేవి పిర్యాదు చేశారు. శుక్రవారం ప్రజాభూమి దినపత్రికలో వెలువడిన కథనానికి అధికార యంత్రాంగం హుటాహుటిన ఆ సమస్యపై స్పందించారు . అయితే ఉదయం నుండి సాయంత్రం వరకు కూడా స్థానిక గ్రామస్తులు ప్రజాప్రతినిధులు సైతం నిందుతులపై కేసు లేకుండా చేసేందుకు ప్రయత్నాలు చేసి ఫలించకపోవడంతో చేతులు ఎత్తేశారు. ఎట్టకేలకు నిందుతులు ఇద్దరిపై గొల్లపాలెం పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## కలెక్టర్ ఆదేశాలతో కేసు నమోదు: ఎంపీడీవో రాంబాబు



శీల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మాణం చేపట్టిన రోడ్డు ధ్వంసం విషయంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆదేశాల మేరకు నిందితులపై కేసు నమోదు చేయించడం జరిగిందని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను నష్టపరిచినా, ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకంటామని ఈవిషయంలో ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని చట్టం తన పని తాను చేసుకుంటుందని ఏది ఏమైనా అక్కడ రోడ్డు ధ్వంసం చేయడం చట్టాన్ని వారి చేతుల్లో తీసుకున్నట్లు అవుతుందని ఎంపీడీవో రాంబాబు ఈసందర్భంగా పేర్కొన్నారు.

## ఇద్దరు నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు: గొల్లపాలెం ఎస్సై.



శీల గ్రామంలో సిసి రోడ్డు ద్వంసం చేసి ప్రభుత్వ ఆస్తిని నష్టపరిచిన కేసు విషయంలో గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశీల గ్రామపంచాయతీ కార్యదర్శి బి.హేమాదేవి, పిర్యాదు మేరకు గ్రామానికి చెందిన వాసిరెడ్డి కృష్ణ మూర్తి, వాసిరెడ్డి మురళీకృష్ణ లపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది అన్నారు.

ఇదిఇలా ఉండగా ప్రభుత్వం ప్రజల అవసరాలు ,సౌకర్యాల కోసం వేలాది కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి ఎన్నడూ లేని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత ,పవన్ కళ్యాణ్ వినియోగంలోకి తీసుకొస్తే అలాంటి రహదారు ధ్వంసం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అయితే ఇక్కడ జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆదేశాలు,అదికారులు తీసుకున్న చొరవ వెరసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మునుముందు ఉపయోగపడతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అసంఘటిత శ్రామిక శక్తిని ప్రోత్సాహించడానికి ప్రవేశ పెట్టిందే ఈ శ్రమ్ పోర్టల్

ప్రజాభూమి అమలాపురం




దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే అసంఘటిత శ్రామిక శక్తిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన కార్యక్రమం ఈ శ్రమ్ పోర్టల్ అని సహాయ కార్మిక కమిషనర్ నాగలక్ష్మిఅన్నారు. ఆమే శనివారం పత్రికలకు పూర్తి వివరాలు అందజేశరు. రిజిస్ట్రేషన్ నుండి గుర్తింపు వరకు సంక్షేమ పథకాలు మరియు ప్రయోజనాల ను అందించడానికి ఈ పోర్టల్ వీలు కల్పిస్తుం దన్నారు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా, ఈ-క్రమ్ పోర్టల్ కార్మికు లు సామాజిక భద్రత, ఉద్యోగ అవకాశాలు మరియు ఆర్థిక చేరికను పొందేలా కార్మిక వ్యవస్థ ను పెంపొందిస్తుందన్నా రు స్వీయ-నమోదు సౌలభ్యం కూడా లబ్దిదా రులకు అందుబాటులో ఉంది.గతంలో ఏ సరకు కావాలన్నా దగ్గర్లోని కిరాణా స్టోర్స్ కి వెళ్లి తెచ్చుటనేవారనీ, అలాగే అల్పాహారానికి రెస్టారెంట్లకు, గృహోప కరణాలకు ఆయా షాపులకు వెళ్లడం సర్వ సాధారణమని కార్పొరేట్ కార్పొరేట్ సంస్థల ప్రవేశం తర్వాత మొత్తం ముఖ చిత్రం మారిపోయిందనీ. ప్రస్తుతం ఏది కొనాలన్నా క్షణాల వ్యవధిలో ముం దు వాలిపోతోందనీ. అంతే కాదు.. ఎక్కడికి వెళ్లాలన్న బైక్. ఆటో, కార్లు కోరుకున్న లోకేషగిరి వద్ద వచ్చి గమ్యస్థానాల కు చేర్చుతున్నాయన్నా రు ఇందులో డెలివరీ బాయ్స్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కార్పొరేట్ కంపెనీల రాకతో అమెజాన్, ఫ్లిప్కార్ట్, జమాటో, కాసిడో, ఓలా, బిగ్ బాస్కెట్ లాంటి సంస్థల్లో పని చేసే కార్మికులు ప్లాట్ఫామ్ ఏర్పరుస్తూ గుర్తింపు పద్ధతిలో ఆన్లైన్ ప్లాట్ఫామ్ మొబైల్ యాప్స్ ద్వారా అసంఘటిత రంగంలో పనివేసే కార్మికులు గుర్తింపు కార్డులు పొందేలా కేంద్ర ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిందన్నారు. తద్వారా పలు సంక్షేమ పథకాలకు వీరు అర్హుల వుతారన్నారు. ఆహార, రవాణా, డెలివరీ , కొరి యర్ సేవలు అందంచే వారు అలాంటి సేవల శ్రామికులందరూ అస%శీ%ఘటిత రంగ కార్మి కులు గా పరిగణించబడ తారన్నారు. ఇలాంటి వారు అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిసర ప్రాంతాల్లో వీరు అవసరం మేరకు పని చేయడం లేకపోతే పనికి దూరంగా ఉండడం చేస్తుంటారన్నారు ఆయా సంస్థలు కూడా వీరిని యాక్టివ్/ఇన్ యాక్టివ్ వర్కర్స్ గా పరిగణిస్తుం టారన్నారు.ఇలా అసంఘటితంగా పనిచేసే వీరంతా ఈ శ్రమ్ లో ఉచితంగా నమోదు ఈనెల 17 వరకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు డెలివరీ బాయ్స్ కోసం ఈ శ్రమ్ పోర్టల్లో నేరుగా నమోదు సాధ్యం కాదనీ ఈ-శ్రమీ పోర్టల్లో ప్లాట్ఫామ్ వర్కర్స్ అనే లింక్ ఉంటుందన్నారు.నమోదు చేసుకోవడం తెలియకపోతే వార్డు, గ్రామ సచివాలయాలు, కార్మికఆ శాఖ కార్యాల యాల్లో ఉచితంగా న మోదు చేసుకోవచ్చన్నారు వయస్సు 16 నుంచి 59 ఏళ్ల మధ్యలో వయసు గలవారు అర్హులన్నారు అదాయపు పన్ను పరిధిలో లేని వారై ఉండాలనీ. ఆయుష్మాన్ భారత్- జన ఆరోగ్య యోజన క్రింద రూ 5 లక్షల వార్షిక ఆరోగ్య బీమా కవరేజ్ ఉం టుందన్నారు.డేటా షేరింగ్ పోర్టల్ రాష్ట్ర ప్రభుత్వాలతో ఇ- శ్రమ్ లబ్దిదారుల డేటాను సురక్షితంగా పంచు కోవ దానికి అనుమతిం చడానికి డేటా షేరింగ్ పోర్టల్ ప్రారంభించబ డిందనీ. నమోదిత అసంఘటిత కార్మికుల కోసం సామాజిక భద్రత మరియు సంక్షేమ ప థకాల లక్ష్యాల అమ లును సులభతరం చేస్తుందన్నారు.స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, రోజు వారీ వేతన కార్మికులు గ్రిగ్ వర్కర్లు నమోదు చేసు కోవచ్చునన్నారు.

## 973/1000 మార్కులు సాధించిన దాసరి ఎల్లారెడ్డి

ప్రజా భూమి తొండూరు



తొండూరు మండలంలో ఒక మారుమూల ప్రాంతం అయిన ఊడవగండ్ల గ్రామానికి చెందిన ఒక సాధారణ రైతు భాస్కర్ రెడ్డి, రవణమ్మ ల కుమారుడు దాసరి ఎల్లారెడ్డి విజయవాడలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ లో"ఎంపీసీ" సెండ్ ఇయర్ లో 973/1000 మార్కులు సాధించినందుకు ఆ గ్రామ ప్రజలు, గ్రామ సర్పంచ్ దాసరి ప్రతిమ సంతోషపడ్డారు. ఇలాగే భవిష్యత్తు లో ఇంకా మంచి ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజా భూమి తొండూరు

తొండూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థినిలు చక్కటి ప్రతిభను చాటారు. మొదటి సంవత్సరం చదువుతున్న 43 మంది విద్యార్థులలో 38 మంది పాసై 88.37%తో ఎంపీసీ గ్రూప్ నందు పావని 435/470, బైపీసీ గ్రూపు నందు . లావణ్య 388/440, సీఈసీ గ్రూప్ నందు . జగదీశ్వరి 384/500, అలాగే రెండవ సంవత్సర ఫలితాలలో 47 మంది విద్యార్థులకు 44 మంది పాసై 93.62% పాసై ఎంపీసీ ప్రథమ స్థానంలో రేవతి 953/1000, బైపీసీలో పూజిత 857/1000, సిఇసి లో రూమా 858/1000, ఇలా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలో చదివి మంచి మార్కులు సంపాదించి ఇటు తల్లిదండ్రులకు అటు కళాశాల యాజమాన్యానికి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కొనియాడారు.

## శాస్వత అన్నదానానికి విరాళం

**- రూ. 5 లక్షలు, దాత నామా నిత్యానంద విరాళం అందజేత**

**- శ్రీ గౌరిదేవి బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్**

ప్రజాభూమి, వేంపల్లె



శ్రీశ్రీశ్రీ గౌరిదేవి బలిజ సంఘం శాస్వత అన్నదానానికి నామా నారమ్మ, నామా చిన్నయ్య దంపతుల కుమారుడు నామా నిత్యానంద్ (ఎన్ఆర్ఐ) విరాళం అందజేసినట్లు ఆ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. శనివారం గౌరిదేవి ఆలయంలో దాత రూ. 5,16,116 ల నగదును అందజేశారు. అనంతరం కుళాయప్ప, చంద్రశేఖర్ లు మాట్లాడుతూ ఆ నగదు రాబడిని ప్రతి ఏడాది కార్తీక మాసం శ్రీ గౌరీదేవి పండుగ పూరైన తర్వాత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే దాత నామా నిత్యానంద ని శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు ప్రసాద్ శర్మ, సంఘ నాయకులు కొత్తూరు రెడ్డయ్య, యడాల రామచంద్ర, గాలి హరిప్రసాద్, ముత్యాల ఆంజనేయులు, కుంభగిరి నాగేంద్ర బాబు, నామా లక్ష్మీ నారాయణ, జ్ఞానేశ్వర్, ఆరుశేర్ల ప్రసాద్, నామా రవి, యడాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బేసిక్ ప్రైమరీ స్కూల్ గానే కొనసాగించండి కాంగ్రెస్ వినతి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల గ్రామం, ముస్లిం కోట వీధిలో దాదాపు 1928 వ సంవత్సరం నుంచి ఉర్దూ స్కూల్ నడుస్తున్నదని ప్రభుత్వం కొత్త జీవో ద్వారా ఈ పాఠశాలను మార్చాలని చూస్తుందని ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కొని ఎంపీపీఎస్ ఉర్దూ మెయిన్ స్కూల్ ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ, జిల్లా విద్యాశాఖ అధికారి ( డిఇఓ)శంషుద్దీన్ కి పిసిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్ వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ ! గత వైసిపి ప్రభుత్వం 117 జీవో ద్వారా 3, 4, 5 తరగతులను గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉర్దూ హైస్కూల్ నందు చేర్చడం జరిగినదని మిగిలిన 1, 2 తరగతిలో విద్యార్థులు ఇక్కడే ఉన్నారని, ఇప్పుడు ఈ ప్రభుత్వం వారు కొత్త జీవో ద్వారా ఫౌండేషన్ ప్లస్ గా ఉన్న ఈ స్కూల్ ను ఫౌండేషన్ స్కూల్ గా మార్చుటకు ప్రతిపాదనలు పంపి ఉన్నారని, అలా కాకుండా ఈ స్కూల్ ను బేసిక్ ప్రైమరీ స్కూల్ గానే కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గంగయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తలు శామీర్,ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఇంజనీర్లు విశ్వేశ్వరయ్య ను ఆదర్శంగా తీసుకోవాలి

**- జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్**

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్రంలో తాగునీరు, సాగునీటితో నవభారత నిర్మాణానికి కృషి చేసిన ఇంజనీర్ మహనీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ కొనియాడారు. శనివారం మోక్షగుండం వర్ధంతి సందర్భంగా పట్టణంలోని విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఇంజనీర్ల కు విశ్వేశ్వరయ్య ఆదర్శమన్నారు. దేశ ఖ్యాతిని నలుదిశలా చాటిన మహోన్నత వ్యక్తి విశ్వేశ్వరయ్య అని చెప్పారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాజెక్టులే ప్రధానమని భావించిన వ్యక్తి విశ్వేశ్వరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లిఖార్జున, గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక వారధి- సైద్ధాంతిక సారధి మాకినేని వర్ధంతి



ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

పీడిత ప్రజల విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు మాకినేని బసవపున్నయ్య గారి వర్ధంతి వేడుకలను బ్రహ్మంగారి మఠం మండలంలోని సుందరయ్య భవనంలో శనివారం వారి చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ... మాకినేని బసవపున్నయ్య (1914-1992) భారత కమ్యూనిస్టు ఉద్యమ అత్యున్నత నేతల్లో ముఖ్యులు. ఉద్యమం వివిధ దశల్లో మార్గదర్శకత్వం వహించడమేగాక సైద్ధాంతికంగా కీలక భూమిక పోషించిన మేధా సంపన్నుడని వారు అన్నారు. తన శక్తియుక్తులన్నిటినీ ప్రజల కోసం ప్రజా ఉద్యమాల కోసమే అంకితం చేసి ఆఖరు వరకూ పోరాడిన అచంచల యోధుడు. ప్రథమ సోషలిస్టు దేశమైన సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన కొద్ది మాసాల్లోనే సిపిఐ(ఎం) అఖిల భారత మహాసభలలో అరుణ పతాకావిష్కరణ చేసి కమ్యూనిజం అజేయమనే ఆత్మ విశ్వాసం వెలిబుచ్చిన ధీశాలి. మానవ చరిత్ర గమనాన్నే మార్చిన కమ్యూనిస్టు భావాలను వారి అపార త్యాగాలనూ ఎవరు అపహాస్యం చేయాలనుకున్నా చెల్లుబాటు కాబోదని హెచ్చరించిన సాహసి. ఉద్యమం ఎప్పుడు విధాన పరమైన అంశాలలో నిర్ణయాలు తీసుకోవలసి వచ్చినా సైద్ధాంతిక సంక్షోభాలు ఎదురైనా సమగ్ర అధ్యయనం చేసి దిశానిర్దేశం అందించిన ధీమంతుడని, అలుపెరగని పోరాటాలు స్ఫూర్తిదాయకంగా నిలిచాడని ఆయన స్ఫూర్తితో అలిపిరిని పోరాటాలు సిద్ధమవుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎర్రంపల్లి అజయ్, పార్టీ నాయకులు ఆంజనేయులు, రాహుల్, భాస్కర్, గురయ్య, అరవింద్ లు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు రథోత్సవం ప్రారంభమైంది.శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు.ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో



శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగు తుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే.



ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలపై రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండలంలో 6 గ్రామ రెవెన్యూ పొలాల్లో వైసిపి నాయకులు గత ఐదు సంవత్సరాలలో చేసిన భూ ఆక్రమణల అక్రమాల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఒంటిమిట్టలోని టిటిడి గెస్ట్ హౌస్ నందు టిడిపి ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, ఒంటిమిట్ట టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, యూనిట్ ఇంచార్జ్ కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, రాజంపేట బీసీ సెల్ టిడిపి అధ్యక్షులు ఎం వి రమణ తెలుగుదేశం పార్లమెంటు అధ్యక్షులు జమ్మర్ది జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం గంగ పేరూరు గ్రామంలో చిన్న చెరువు ఆక్రమణ గురించి ప్రజా సమస్యల ప్రజా వేదికలు ఫిర్యాదు చేయడం జరిగినది మండల తెలుగుదేశం పార్టీ వారి. విషయం మీద స్పందించి రెవెన్యూ వారు,ఇరిగేషన్ వారు, పోలీస్ శాఖ వారు తొలగించడం జరిగినది. కొద్ది రోజుల కిందట వైసిపి నాయకులు మామిడి అబ్బిరెడ్డి, రైస్ మిల్లర్ సుబ్బారెడ్డి, యధా ప్రకారం చెరువు మధ్యలో సాగు చేస్తున్నారు.వై సి పి దౌర్జన్యాలుకు అడ్డు అదుపు లేకుండా పోయినదని వారికి విన్నవించామన్నారు. గంగ పేరూరు గ్రామ రెవెన్యూ పొలంలో సర్వేనెంబర్:15 లో ఆక్రమణ బోరు మోటరు పెట్టడం జరిగినది, సర్వే నంబర్ 61 లో ఆక్రమణ బోరు భూమి ఆక్రమించడం జరిగింది. సర్వే నెంబర్ 53 లో గ్రామ కంఠం రాళ్లగుట్ట లో 1:20 సెంట్లు పసుపు పంట వేసి సాగు చేస్తున్నారని వారికి తెలిపామన్నారు. రెండో అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయం ఏకశిలా నగరం రాష్ట్ర పండుగగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం వారి స్థలంలో సర్వే నెంబర్:1520/2సి లో 20 సెంట్లు స్థలంని 1.5కోట్ల విలువచేసే స్థలాన్ని తహసిల్దార్ గారి కార్యాలయం 100 మీటర్ల దూరంలో కళ్యాణమండపంకి 10 మీటర్లు దూరంలో మామిడి అబ్బిరెడ్డి అనే వ్యక్తి కబ్జా చేసినాడని వారికి విన్నవించామన్నారు. ఒంటిమిట్ట మండలం ఒంటిమిట్ట గ్రామ పొలంలో ఆర్ఎస్సార్ ప్రకారం సర్వే నంబర్ 2049 లో 476 ఎకరాల కొండ పరంబోకు కింద నమోదు అయింది ఇక్కడికి అతి సమీపంలో కడప రేణిగుంట జాతీయ రహదారి నిర్మించాలని ప్రభుత్వం అనుమతించింది. అతి సమీపంలో రెండో అయోధ్యగా పేరుగాంచిన శ్రీ కోదండ రామాలయం కళ్యాణ మండపం 100 మీటర్ల దూరంలో సర్వే నెంబర్: 2049 ఉంది ఇక్కడ స్థలాల రేటు భారీగా పెరగడంతో కొంతమంది దొంగ పత్రాలు సృష్టించి ప్రభుత్వ స్థలంలో పాగా వేశారు అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. ఇప్పటికే కొందరు గదులు చేపట్టారు మరి కొంతమంది పునాదులు వేస్తున్నారు, ఇంకొందరు సిమెంటు దిమ్మెలతో పనులు చేస్తున్నారు ఇప్పటికే ఎక్కడ ఆక్రమిత భూమిని సొంత ఆస్తిల బేరం పెట్టి సెంటు.1 మూడు నుంచి ఐదు లక్షల వరకు తీసుకొని దర్జాగా విక్రయిస్తున్నారు. విక్రయిస్తున్నారు. రెవెన్యూ రెవెన్యూ అధికారుల దృష్టికి వెళ్లిన చెయ్యి తీసుకోవడం లేదు .కొత్తగా నూతన జాతీయ రహదారి వస్తుందని అధికారులతో కుమ్మక్కై ఎలాంటి అసైన్మెంట్ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పిత్రాజితం, అనువంశికం పేరిట వ్రాయించుకున్నారు .రెవెన్యూ వెబ్ ల్యాండ్ లో భూ రికార్డులల్లో పేర్లు నమోదు చేశారు, కొంతమంది ఇదే సర్వే నెంబర్ లో వైసిపి నాయకులు నిమ్మ,మామిడి,జామ వంటివి పంట సాగు చేస్తున్నారు. ఒంటిమిట్ట గ్రామ రెవెన్యూ పొల్లంలో సర్వే నెంబర్: 2049 జరిగిన భూ అక్రమాల అక్రమ కట్టడాలు వెబ్ ల్యాండ్ లో పేర్లు మార్పు పై సమగ్రంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రార్థన. పెన్న పేరూరు గ్రామ రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్: 661 లో దాదాపు 1700 ఎకరాలు ఉంది ఆ సర్వే నెంబర్లు వైసిపి నాయకులు దాదాపు 700 ఎకరాలు నిమ్మ, జామ్మ,మామిడి పలు రకాల పంట సాగు చేస్తున్నారు. 659 సర్వే నెంబర్లు లో 300 ఎకరాల భూ ఆక్రమణ వైసీపీ నాయకులు గత ప్రభుత్వంలో చేశారు.662 మరియు 661 సర్వేనెంబర్లలో ఇదివరకు అసైన్మెంట్ కమిటీలో దాదాపు 100 మంది లబ్దిదారులకు ఆన్లైన్లో,రైతు భరోసా, పడుతున్నాయి వారికి సబ్ డివిజన్ చేయలేదు వారికిచ్చిన భూములు కూడా వైసిపి నాయకుల కనుసన్నల్లో ఉన్నాయని తెలిపామన్నారు. ఒంటిమిట్ట మండలం మంగంపేట గ్రామ రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్:1 , 26,83 లో దాదాపు 90 ఎకరాల పైగా వైసిపి నాయకులు భూ ఆక్రమణ చేసినారు. ఒంటిమిట్ట మండలం జోగులపల్లి గ్రామ రెవెన్యూ పొలంలో సర్వేనెంబర్ 266 లో 4000 ఎకరాలకు పైగా ఉన్నది ఆక్రమణదారులు దాదాపు వెయ్యకరాల కు తప్పుడు పత్రాలు ఉన్నాయి దాదాపు 50 నుంచి 60 మందికి పైగా వైసిపి నాయకులు కను సన్నల్లో ఆక్రమణ చేసి ఉన్నారని తెలిపామన్నారు. ఒంటిమిట్ట గ్రామ రెవెన్యూ పొలంలో మురుకుండాశ్రమం నుండి గంగల చెరువుకు పోయే వంక దాదాపు 9 ఎకరంలో భూ ఆక్రమణ జరిగినది దాని విలువ రెండు కోట్లు సర్వే నెంబర్లు 160,162,165,166,167,169,170. ఈ నెంబర్లలో వంకపోవుతున్నది వంకను సరి చేయవలసిందిగా కోరుతున్నాము.

కుడమలూరు రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 401 ఒకటిలో దాదాపు 1500 ఎకరాల భూమి ఉన్నది ఆ భూమిలో కొంతమంది ఇప్పుడు దోస మరియు కలింగా పంటలు వేసి ఉన్నారు. వైసీపీ నాయకులు ఆక్రమించి యున్నారు. నరసింహారెడ్డి వైసీపీ లీడర్ మరియు డీలర్ అలాగే వైసిపి 41వ బూతు ఏజెంట్ ఆక్రమించాడు. పెన్నా పేరూరు గ్రామ పొలంలో 661 సర్వే నెంబర్లు సుమారు 80 ఎకరాలు వైసీపీ నాయకుడు హెరింగార్డు పోలీ పోలీస్ దొడ్డిపల్లి నరసింహులు అనే అతను అతని భార్య వైసిపి మాజీ ఎంపీటీసీ 80 ఎకరాల పంట సాగు చేస్తూ మూడు ట్రాన్స్ఫారములు అలాగే భారీగా కంచ



పెద్ద గేటు ఏర్పాటు చేయడం జరిగినది అలాగే ఒంటిమిట్ట దేవస్థానము దగ్గర రెండు రూములు ఆక్రమణ చేసి ఉన్నారు. పైన తెలిపిన విషయాలన్నిటి మీద సమగ్ర విచారణ చేసి వారి మీద కఠిన చర్యలు తీసుకొని పీడీ యాక్ట్, క్రిమినల్ కేసులు పెట్టి, భవిషత్తు లో ఇంకెప్పుడు ప్రభుత్వ ఆస్తుల విషయంలో జోక్యం చేసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఒంటిమిట్ట మండలంలోని ప్రభుత్వ భూములు అన్నింటిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం కోవాలని కోరామన్నారు . ఆయన భూ ఆక్రమణలపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఒంటిమిట్ట చెరువు సుందరీకరణ జాంబవంతుని విగ్రహం 108 అడుగులు నిర్మించాలని, ,చెరువు ట్యాంక్ బండ నిర్మాణం మరియు వాకింగ్ ట్రాక్,బోటు షికారుకు ఒంటిమిట్ట చెరువులో నిర్వహించాలని. రామాలయం గర్భగుడి నుండి కళ్యాణ మండపం గర్భగుడి వరకు విస్తరణ పనులు జరగాలని, చెరువు కట్టపై ఉన్న ఔట్ పోలీస్ స్టేషన్ నుండి రైల్వే స్టేషన్ గుట్ట వరకు హైవేకి లెవెల్ చేయడం జరగాలని కోరామన్నారు. వావిలకోలను సుబ్బారావు కొండగుట్టను చెట్లను పెంచి విద్యుత్ దీపాలతో అలంకరణ జరగాలని కోరామన్నారు. :ఒంటిమిట్ట శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా వస్తున్న పంపింగ్ స్కీమును తిరుమల తిరుపతి దేవస్థానంలో కలపాలని కోరారు. ఒంటిమిట్ట మండలంలో రాష్ట్ర పండగ గుర్తించే శ్రీరామనవమి మండలంలో 20 గ్రామాలలో టీటీడీ ద్వారా నిర్వహించాలి. ఒంటిమిట్ట గ్రామపంచాయతీ టీటీడీ వారు అభివృద్ధి చేయాలి ,అలాగే ఒంటిమిట్ట గ్రామపంచాయతీని టీటీడీ వారు దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని కోరుతున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉమ్మడి జిల్లా నుండి ప్రతి నియోజకవర్గం నుండి బ్రహ్మోత్సవాలకు ఆర్టీసీ బస్సులను నడపాలన్నారు. 2019 సంవత్సరంలో రామాయణం ప్రాజెక్టు 33 కోట్లు అప్రూవల్ అయినది ఆ పనిని ఆపినారు దానిని యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఒంటిమిట్ట గ్రామంలో 100 సంవత్సరాల నుండి నడివీధి గంగమ్మ తల్లి ఉన్నది ప్రతి ఏడాది జాతర జరుపుతారు.ఐదు సెంట్లు స్థలం ఉన్నది .ఆ స్థలంలో టీటీడీ వారు గుడిని నిర్మించాలని కోరారు. ఒంటిమిట్ట రామాలయం దగ్గర బమ్మెర పోతన మండపాన్ని సుందరీ చేపట్టాలన్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో శాశ్వత వస్తువుల సముదాయం మరియు శాశ్వత అన్నదాన సత్రం నిర్మించాలని కోరారు. ఒంటిమిట్ట చెరువు నీటితో డ్రిప్పు పైపు పెట్టి కొండ ప్రాంతాన్ని పడమర భాగాన టీటీడీ వారు చెట్లు పెంచి సుంద్రీకరణ చేయాలని కోరారు.

## అర్ధాంతరంగా ఆగిపోయిన మార్కెట్ యార్డ్ పనులు , రైతుల ముఖంలో చిరునవ్వు ఎప్పుడు :సిపిఐ


**ముళ్ళకంప చెట్లకు మూడు కోట్ల పనులు పరిమితం కాకుండా వెంటనే పనులు ప్రారంభించాలి సిపిఐ డిమాండ్**

**మార్కెట్ యార్డు పూర్తి చేయుటకు నిధులు కేటాయించాలి సిపిఐ డిమాండ్**

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కలసపాడు, కాశినాయన, బి కోడూరు, పోరుమామిళ్ల , మండలాల రైతుల చిరకాల కోరిక, ఆరు ఎకరాలలో మూడు కోట్ల రూపాయలు వ్యాయామంతో మార్కెట్ యార్డ్ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడం చాలా బాధాకరమని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, లు సీపీఐ పోరుమామిళ్ల మండల సమితి బృందంతో మార్కెట్ యార్డును పరిశీలించి వెంటనే పనులు ప్రారంభించాలని వారు అధికారులను డిమాండ్ చేశారుఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పుల్లివీడు పంచాయతీలోని మార్కెట్ యార్డ్ పనుల బిల్లులు ఇవ్వలేదని, మూడు కోట్ల రూపాయల గాను, 60 లక్షల వరకే డబ్బులు వచ్చాయని కాంట్రాక్టర్లు చెప్పడం జరుగుతుంది. వాస్తవానికి మార్కెట్ యార్డును పరిశీలించగా కంపచెట్లకే నిలయంగా బిల్డింగ్ రూపం కూడా లేకపోయి, మందు బాబులకు అసంఖ్య కార్యకలాపాలకు, నిలయంగా మారి అర్ధంతరంగా పనులు ఆగిపోయి నాలుగు మండలాల రైతుల చిరకాల ఆకాంక్ష నెరవేరుతున్నదన్న సమయంలో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయి నిలిచిపోవడం జరిగింది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రైతుల కు మేలు చేస్తాం ,రైతు బాధలకు పెద్దకొడుకులా ఉండి ఆపదలో ఆదుకుంటాం అని ప్రగల్బాలు పలుకుతున్న పాలక ప్రభుత్వాలకు ఇలాంటి రైతులకు ఉపయోగపడే పనులు , కళ్ళుండి చూడలేని గుడ్డివాడిలా చెవులు ఉండి వినలేని చెవిటి వాడిలా ఉండకుండా వెంటనే మార్కెట్ యార్డ్ పనులు ప్రారంభించి రైతుల ప్రభుత్వం, దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసమే మా ప్రభుత్వాలు ఉన్నాయని, మాటల్లో కాకుండా పనులు ప్రారంభించి చూపించాలని వారు కోరారు. అలాగే మార్కెట్ యార్డు పూర్తి అయితే రైతుకు పండిన పంట ధాన్యం వర్రీ ,సజ్జ, మిరప, ఒంటి పంటలు పండిన తరువాత ధాన్యం నిలువ ఉంచుకొని గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత అమ్ముకుంటే అప్పుడు రైతుకు లాభం చేకూరుతుందని వారన్నారు ఈ విధంగా రైతుకు నిల్వ పెట్టుకోవడానికి మార్కెట్ యార్డ్ పూర్తి అవుతుందన్న సమయంలో ఎక్కడి పనులు అక్కడ ఆగిపోవడం, మార్కెట్ యార్డుపై పాలక ప్రభుత్వాలు ఎలాంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పాలకులు నిద్రమత్తు వీడి రైతులకు ఉపయోగపడే మార్కెట్ యార్డును కాంట్రాక్టు బిల్లు అందించి, పనులు ప్రారంభించాలని లేనిపక్షంలో స్థానిక సంస్థ ఎలక్షన్లలో గ్రామ గ్రామాల్లోని రైతులను కోడగట్టుకుని మీరు మార్కెట్ రేట్లు పనులు పూర్తిచేసి పంచాయతీ ఎలక్షన్లకు రావాలని రైతులు ఆవేదన చెందుతున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, ప్రసాద్, పేరయ్య, తదితరులు పాల్గొన్నారు



## చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఏ వన్ గ్లోబల్ కాలేజ్ అధినేత మీర్జా షంషేర్ అలీ బేగ్ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టు ద్వారా ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని గిద్దలూరు వైయస్సార్ పార్టీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నావెంకట రాంబాబు చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా అన్నామాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో శుభ పరిమాణం అని అని కొనియాడారుఅనంతరం షంషీర్ అలీ బేక్ మాట్లాడుతూ ప్రతి వేసవి కాలంలో మా చారిటబుల్ ట్రస్ట్ తరఫున చలివేంద్రాలు మరియు ఉచిత మంచినీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్ కౌన్సిలర్ ఉత్తమ కుమార్ డాక్టర్ చెప్పల్లపల్లి శ్రావణి డాక్టర్ మక్బుల్ భాష పలువురు నాయకులు పాల్గొన్నారు

## అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించిన పట్టణ అధ్యక్షుడు పాదర్తి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించి అక్కడ ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకుని ప్రతిరోజు ఓపి ఎంత వస్తుంది డాక్టర్ల కొరత ఏమైనా ఉందా స్టాఫ్ సమస్య ఏమైనా ఉందాఅని. తెలుసుకొని ప్రభుత్వపరంగా. ఇంకాఏమైనా అవసరాలు ఉన్నాయనితెలుసుకోవడం జరిగింది అలాంటి సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని హెల్త్ సెంటర్ డాక్టర్ అడగడం జరిగింది ఈ కార్యక్రమంలో గొల్ల సతీష్ కుమార్. పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ యశ్వంత్ ను కలిసిన బిజెపి నేత కృష్ణారావు



ప్రజాభూమి మార్కాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన భద్రత అధికారి తంగిరాల యశ్వంత్ ని మార్కాపురం లోని ఆయన స్వగృహంలో శనివారం బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణారావు, యశ్వంత్ తో మాట్లాడుతూ మార్కాపురం ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముఖ్యంగాముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిచేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయడం, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం,మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని కొనసాగించడం వంటి కీలకమైన పనులు పెండింగ్లో ఉన్నందున వీటిపై చంద్రబాబు నాయుడు కి సానుకూలమైన దృక్పథం కలిగించేలా మీరు ఈ ప్రాంతంపై దృష్టి పెట్టాలని అన్నారు

## వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓబుళరెడ్డి

ప్రజా భూమి ,రామచంద్రపురం



వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండలం సి. రామాపురం కు చెందిన ఓబుళరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి అధినాయకత్వం నియామక ఉత్తర్వులను జారీ చేసింది. ఎస్వీ యూనివర్సిటీలో పీజీ, పీహెచ్.డీ పూర్తి చేసిన ఓబులరెడ్డి, సుదీర్ఘకాలం విద్యార్థి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు. ఈ నేపథ్యంలో వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓబుళ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఓబుళ రెడ్డి మాట్లాడుతూ..రాబోయే రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ సీఎం గా గెలిపించేందుకు విద్యార్థులు, యువతను ఏకతాటిపైకి తీసుకొచ్చి కృషి చేస్తామని తెలిపారు. తన నియామకానికి తోడ్పడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల సమన్వయకర్త, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి గారికి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారికి, ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గారికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో విజయ దుందుభి మోగించిన కమలా విద్యార్థులు.

ప్రజాభూమి మర్కాపురం



నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచారని కమలా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎం పి సి విభాగం లో దేవండ్ల అశోక్ 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం, పట్టణంలో మొదటి స్థానం లో నిలిచారని,తరువాత స్థానంలో గర్రె నిశ్చల 463 మార్కులు, షేక్ సబిహా 463 మార్కులు, 460 కి పైగా మార్కులు 10 మంది సాధించారని, అలాగే బై పి సి విభాగం లో షేక్ షాహిన్ 440 మార్కులకు గాను 433 మార్కులతో పట్టణంలో ద్వితీయ స్థానం, లింగాల ప్రిస్కిల్ల 440 మార్కులకు గాను 431 మార్కులు సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఎం పి సి విభాగం లో టి జిష్ణు సాయి ప్రణవ్ 1000 మార్కులకు గాను 982 మార్కులతో కళాశాలలో మొదటి స్థానం, బై పి సి విభాగం లో ఇమ్మడి కిరణ్ 978 మార్కులతో మొదటి స్థానం సాధించారు. అత్యుత్తమ మార్కులతో పాటు అత్యధిక పాస్ పర్సెంటిజీ తో మా విద్యార్థులు ముందున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. కమలా విద్యాసంస్థల కరెస్పాండంట్ పెనుగొండ పవన్ కుమార్ మా అధ్యాపకులు సాధారణ విద్యార్థులతో కోర్పొరేట్ సంస్థలకు దీటుగా పోటీపడి రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారని,విద్యార్థుల కు ప్రత్యేక అభినందనలు తెలిపారు

## మార్కాపురం ఎమ్మార్వో కి తప్పిన పెను ప్రమాదం

### స్వల్ప గాయాలతో బయటపడ్డ ఎమ్మార్వో చిరంజీవి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నుండి ఒంగోలు వెళ్లే క్రమంలో పొదిలి దగ్గర తిరగబడ్డ వాహనం ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసం కాగా ఎమ్మార్వో కి స్వల్ప గాయాలతో బయటపడ్డ వైనంసెల్ఫ్ డ్రైవింగ్ వెళ్లే క్రమంలో ఎదురు వచ్చే వాహనాన్ని తప్పించబోయిన క్రమంలో బోల్తాపడ్డ కారు ఈ సంఘటనలో ఎమ్మార్వో కి స్వల్ప గాయాలు, తప్ప ఎటువంటి ప్రాణాపాయం కలగకపోవడంతో ఊపిరిపించుకున్న సిబ్బంది.విషయం తెలుసుకున్న సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికిబయలుదేరిపరిశీలించారు.

## ఇంటర్ ఫలితాలలో అక్షర కళాశాల దే అగ్రస్థానం

### - కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయభారతి

ప్రజాభూమి, వేంపల్లె



శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక అక్షర బాలికల జూనియర్ కళాశాల అమ్మాయిలు మండల స్థాయిలో మొదటి స్థానం సంపాదించారని కళాశాల కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయభారతి తెలిపారు. మొదటి సంవత్సరం యం.పి.సి విభాగం లో 445 మార్కులతో వైష్ణవి సుకన్య మండలం ఫస్ట్ గా నిలిచారు. ద్వితీయ సంవత్సరం యం.పి.సి విభాగం లో 963 మార్కులతో యస్.పాతిమా, బైపిసి విభాగం లో 956 మార్కులతో వి.వైష్ణవి మండల స్థాయి లో మొదటి స్థానం సాధించారు. మొదటి సంవత్సరం లో యస్.ముబీనా 433 మార్కులతో మండలం లో ద్వితీయ స్థానం తో పాటు 400 పైగా 8మంది అమ్మాయిలు సాధించారు. రెండవ సంవత్సరం లో కె.ముత్యాలమ్మ, యస్.అఫ్సీన్ లు 962 మార్కులతో మండల ద్వితీయ స్థానం తో పాటు 8మంది అమ్మాయి లు 900పైగా మార్కులు సాధించారని పేర్కొన్నారు. అనంతరం స్వీట్లు పంచి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల వద్ద బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.

## ఎడిటర్, విలేకరులపై కేసులు ఉపసంహరించుకోవాలి

### -శాంతియుత ర్యాలీ నిర్వహించిన పాత్రికేయులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఇటీవల పల్నాడు జిల్లాలో జరిగిన సంఘటనకు సంబంధించి సాక్షి దినపత్రిక ఎడిటర్, 6 మంది విలేకరులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని శనివారం హిందూపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రెస్ క్లబ్ నుండి ప్రారంభమైన ర్యాలీ వివిధ రహదారుల గుండా అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. పాత్రికేయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, పోలీసు కేసు ఆధారంగా వార్త ప్రచురించిన ఎడిటర్, ఆ వార్తలు రాసిన విలేకరులపై అక్రమంగా కేసులు నమోదు చేయడం తగదన్నారు. వెంటనే సంబంధిత కేసులను ఉపసంహ రించుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ పత్రికలకు చెందిన పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా రాజకీయలు పాల్గొన్నారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి:

### సూపర్వైజర్ రేవతి


ప్రజా భూమి, రామచంద్రపురం



పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐసిడిఎస్ రాయల్ చెరువు సెక్టార్ సూపర్వైజర్ రేవతి అన్నారు. రామచంద్రపురం మండలంలోని ఐసిడిఎస్ కేంద్రాలలో నిర్వహిస్తున్న పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం అనుపల్లి పంచాయతీ గోకులాపురం అంగన్వాడి కేంద్రం నుంచి అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, బాలింతలు, గర్భిణీలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ గర్భవతులు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా పిల్లలకు ఆరోగ్యవంతమైన జన్మను ఇవ్వచ్చునన్నారు .గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీలావతి, అంగన్వాడి టీచర్ ప్రమీల, విమల, తరుణి, హారిత, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి శ్రీ మూలాస్థాన ఎల్లమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన..!

ప్రజా భూమి, చంద్రగిరి:



చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం నందు ఆదివారం నుంచి మంగళవారం వరకు మూడు రోజులుపాటు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమంనిర్వహిస్తున్నామని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డిఆలయ ఈవోకే.మమతసంయుక్తంగా తెలిపారు. అనంతరంవారు మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం 7 గంటలకు ఉంజలిసేవ కార్యక్రమం నిర్వహిస్తారనిఅన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నభక్తులు రూ" 516/- లుచెల్లించి పూజలో పాల్గొనవచ్చుమనిఅన్నారు.ఈ లక్ష కుంకుమార్చన పాల్గొనే భక్తులకు పసుపుకుంకుమ, పసుపు దారం, గాజులు, జాకెట్టు,శ్రీ లక్ష్మీదేవిఫోటో, ప్రసాదము సమర్పిస్తారని ఆలయ ఈవో కే. మమత తెలిపారు.ఆలయంలో జరుగు లక్ష కుంకుమ అర్చనకు భక్తులు అధిక సంఖ్యలోతరలి రావాలనిఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనిఅమ్మవారి కృపకుపాత్రులు కావాలని తెలిపారు.

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

ప్రజాభూమి, పులివెందుల



ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవ ని అర్బన్ సీఐ చాంద్ బాషా హెచ్చరించారు. శని వారం ఆయన పట్టణంలోని పాత బస్టాండ్ సమీ పంలో రహదారిలో రోడ్డుకు అడ్డంగా వాహనాలను ఉంచిన డ్రైవర్లను హెచ్చరించారు.ముఖ్యంగా దుకాణాల ముందు వాహనాలు నిలిపి ఉంచడం తోనే ఇబ్బందులు ఎదురవుతున్నట్లు గుర్తించారు. దుకాణదారులకు ఒకటికి రెండుసార్లు హెచ్చ రించి పద్ధతి మార్చుకోకుంటే కేసులు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ట్రాన్స్పోర్ట్ వాహనాలను నిర్ణీత వేళల్లోనే తిరిగేలా చూడాలని ఆదేశించారు. బస్సులు నిలిపే ప్రదేశాల వద్ద ఆటోలు నిలపడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండడంతో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియంత్రణ పై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ, కానిస్టే బుల్ శ్రీను,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సీఐ హామీ

### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ హర్షం

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని ట్రాఫిక్ సమస్య ను పరిష్కరిస్తామని సీఐ నరసింహులు హామీ ఇవ్వడం పట్ల జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ నరసింహులు ను మర్యాద పూర్వకంగా కలిసి పట్టణ, గ్రామీణ సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా సీఐ సానుకూలంగా స్పందించారని దాసరి రవిశంకర్ తెలిపారు. రూరల్ బైపాస్ రోడ్డు నందు గస్తీ తిరుగుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఇందులో భాగంగా రవిశంకర్ ఆయనను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. సీఐ ని కలిసిన వారిలో ఆ పార్టీ సభ్యులు నాగ మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆరాధన గురు పూజ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



కాలజ్ఞాన సృష్టి కర్త శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం లో మే నెల 4వ తేదీ నుండి 9వ తేది వరకు జరుగు ఆరాధన గురుపూజ మహోత్సవాల సందర్భంగా మైదుకూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారి ఆరాధన మతపరంగా గొప్ప ప్రాధాన్యత కలిగి ఉందని, భక్తుల పాల్గొనదగిన మహోత్సవంగా నిలుస్తుందన్నారు. ఆవిష్కరణ అనంతరం బ్రహ్మంగారి మఠం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఎమ్మెల్యేను అధికారికంగా ఆరాధన కార్యక్రమానికి ఆహ్వానించారు. అదేవిధంగా మండల కేంద్రంలో కళ్యాణ మండపం మరియు పోలేరమ్మ గుడి వద్ద చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు మఠాధిపతి కుమారుడు వెంకటాద్రి స్వామి, టీడీపీ మండల నాయకులు పూజ శివ యాదవ్ తో సహా పలువురు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## వక్స్ బోర్డ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి



ప్రజాభూమి మార్కాపురం.

మార్కాపురం దేశంలో కోట్లాది మంది ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్స్ బోర్డు సవరణ బిల్లునువెంటనే.ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఐ, ఇన్సాఫ్, ఎంపీజే పార్టీలు శనివారం పట్టణంలోప్రదర్శననిర్వహించాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడుతూ ఎన్ డి ఏ ప్రభుత్వం మొదటి నుండి ముస్లింలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ వస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే నేడు వక్స్ బోర్డు సవరణ బిల్లు చేసి, వారి ఆస్తులను కాజేందుకు మోడీ సర్కారు కుట్రపన్నిందని నాసరయ్య విమర్శించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిఎస్కెఖాసింమాట్లాడుతూ వక్స్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ మోదీ ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమని విమర్శించారు.ఎంపీజే రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎస్.కె. అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలను అమలుపరచడంలో మోడీ ప్రభుత్వం ముందు ఉంటుందని విమర్శించారు. అందులో భాగంగానే నేడు దేశమంతా తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నప్పటికీ ముస్లింల మనో భావాలు దెబ్బతినే విధంగా వక్స్ బోర్డు సవరణ చట్టం తీసుకొని వచ్చిందని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వ తిరోగమన విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకు సిద్ధంగా ఉండాలని ఎంపీజె రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కె అబ్దుల్ రజాక్ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, పార్టీ నాయకులు దుప్పట్ల కాశయ్య, శేఖర్, ఎంపిజే నాయకులు ఎస్.కె రసూల్, మధినా మసీదు ముత్తవల్లి షేక్ కరీముల్లా గఫూర్, సీఎం ఖాసీం,ఎర్ర కాసిం లు పాల్గొన్నారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677